

కుప్పకూలిన అరటి

- కిలో రూ.22 నుంచి 6కు పడిపోయిన ధర
- పెట్టిన పెట్టుబడి సైతం గిట్టుబాటు కాని వైనం
- లబోదిబోమంటున్న రైతాంగం
- అరటి రైతుపై ప్రకృతి కోపం

రాజంపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రాజంపేట డివిజన్‌లో అరటి ధరలు ఒక్కసారిగా కుప్పకూలిపోయాయి. మూడునెలల కిందట కిలో రూ.22 పలికిన అరటి ధర నేడు ఏకంగా రూ.6కు పడిపోయింది. దీంతో ఆరుగాలం కష్టించి వడ్డీలకు అప్పులు చేసి పెట్టిన వ్యవసాయ ఖర్చులు కూడా లభించే పరిస్థితి లేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తారంగా అరటి లభించడం, అత్యంత నాణ్యమైన అరటి లభిస్తుండడం, ఈ సీజన్‌లో అరటికి డిమాండ్ లేకపోవడం కారణాల దృష్ట్యా అరటిని కొనే నాథుడే లేకుండాపోయారు. రాజంపేట డివిజన్‌లోని సుమారు అన్ని గ్రామాల్లో అరటిని పండించని రైతు ఉండడు. ఇక్కడ ప్రధాన ఆదాయ వనరు అరటి. సుమారు 50 వేల ఎకరాల్లో అరటిని పండిస్తారు. మూడు నెలల కిందట అరటి కిలో రూ.22 ధర పలికింది. ఒక్కసారిగా మూడు నెలల్లోనే ఆరు రూపాయలకు పడిపోయింది. ప్రకృతి వైపరీత్యాలు, సీజన్‌ను బట్టి రేట్లు మారడం, నాణ్యతా ప్రమాణాల్లో ఇబ్బందులు రావడం, డిమాండ్ తగ్గడం ప్రధాన కారణమని చెప్పవచ్చు. రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లోని 11 మండలాల్లో ఒకటి రెండు మండలాలు మినహా అరటే ప్రధాన జీవనాధారం. 50 వేల ఎకరాల్లో అంటే ఎకరాకు కనీసం మూడు లక్షల రూపాయలు వ్యాపారం జరుగుతుంది. ఆ విధంగా 50 వేల ఎకరాల్లో లెక్కించుకుంటే రూ.150 కోట్లు వ్యాపారం జరుగుతుంది. అందులో పెట్టుబడి ఎకరాకు రూ.లక్ష ఖర్చు వస్తుంది. ఆ విధంగా రూ.50 కోట్లు వ్యవసాయ ఖర్చులు పోయినా వంద కోట్లు సులభంగా రైతులకు ఆదాయం లభిస్తుంది. మేలు రకమైన చెట్లు విత్తడం, దుక్కులు దున్నడం, ఎరువులు వాడడం, తెగుళ్లకు క్రిమి సంహారక మందులు వాడడం ఇత్యాది ఖర్చులు ఎకరాకు లక్ష రూపాయలు ఉంటుంది. మామూలుగా ఒక ఎకరాకు వెయ్యి చెట్లను నాటుతారు. ఒక్కో చెట్టు గెల 20 కిలోల నుంచి 25 కిలోలు వస్తుంది. కిలో రూ.20 లెక్కన లెక్కించుకున్నా ఒక్క గెలకు రూ.500 ఆదాయం వస్తుంది. మామూలుగా వెయ్యి చెట్లకు 500 లెక్కన ఆదాయం వేసుకుంటే చేతికి రూ.5 లక్షలు వస్తుంది. అయితే ప్రకృతి విపత్తులు, తెగుళ్ల, డిమాండ్ లేకపోవడం వల్ల ఆరు రూపాయలకు పడిపోవడంతో గెలకు ప్రస్తుతం రూ.120 కూడా రాదు. ఇది వ్యవసాయ ఖర్చులకు కూడా సరిపోదు. దీనివల్ల ఒక్కసారిగా సుమారు 50 కోట్లకు పైబడి రైతుకు నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం పులివెందుల, అనంతపురం అరటి కాయలకు మంచి డిమాండ్ ఉంది. పులివెందుల, అనంతపురం ప్రాంతాల్లో అక్కడ నేలను బట్టి పెద్ద సైజులో మేలు రకమైన అరటి పంట లభిస్తుంది. రాజంపేట అరటితో పోల్చుకుంటే సుమారు 50 శాతం రెట్టింపుతో నాణ్యమైన అరటి ఆ ప్రాంత భూసారాన్ని బట్టి లభిస్తుంది. అక్కడి అరటితో రాజంపేట ప్రాంతంలో పండే అరటిని పరిశీలిస్తే అరటి గెల సైజులోను, కాయకు ఏర్పడే మంగు, మచ్చలు భారీ ఎత్తున సైజు తగ్గడం వల్ల పులివెందుల అరటి కంటే రాజంపేట ప్రాంతంలో పండించే అరటికి డిమాండ్ తక్కువ. ప్రస్తుత సీజన్‌లో అరటికి అంత డిమాండ్ ఉండదు. ఇలాంటి కారణాల వల్ల రాజంపేట అరటి రైతులు ప్రస్తుతం నష్టాల్లో కూరుకుపోతున్నారు.



రాజంపేట ప్రాంతంలో సాగైన అరటి పంట



తెగులు సోకి పక్వానికి రాకుండానే మాగిపోతున్న అరటి కాయలు

గిట్టుబాటు ధర కల్పించాలి



భారీగా తగ్గిన అరటి ధరలపై ప్రభుత్వం చర్యలు తీసుకుని గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా రాజంపేట ప్రాంతంలో ఉద్యాన పంటలు ఎక్కువ. మామిడి, బొప్పాయి కంటే విస్తారంగా పండేది అరటి పంటే. ఈ ప్రాంత రైతాంగానికి అరటి జీవనాధారం. మూడు నెలల కిందట రూ.22 కిలో ధర ఉండి ప్రస్తుతం ఆరు రూపాయలకు పడిపోవడం దారుణం. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- సి.సుధీర్‌కుమార్ నాయుడు, రైతు, చుండువారిపల్లె, రాజంపేట మండలం

కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలి

రాజంపేట, కోడూరు ప్రాంతాల్లో ఉద్యానవన పంటల ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి కోల్డ్‌స్టోరేజీలను ఏర్పాటు చేయాలి. ఫలితే పండించిన పంటను నిల్వ చేసుకోవచ్చు. గిట్టుబాటు ధరలు లేనప్పుడు కోల్డ్‌స్టోరేజీలో ఉంచి గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత అమ్ముకోవచ్చు. దీనివల్ల సాధ్యమైనంత వరకు నష్టం ఉండదు. ఈ ప్రాంత ఉద్యానవన రైతులను దృష్టిలో పెట్టుకుని అరటి, బొప్పాయి, నిమ్మ తదితర పంటలను నిల్వ చేసుకోవడానికి కోల్డ్‌స్టోరేజీలు అవసరం. కావున ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలి.

-ఎ.శంకరయ్య, రైతు, గొబ్బూరువారిపల్లె, ఓబులవారిపల్లె మండలం



29న సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



స్థల పరిశీలన చేస్తున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డీవో తదితరులు

చిన్నమండెం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఈనెల 29వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన ఉండవచ్చన్న ఉన్నతాధికారుల సమాచారం మేరకు పర్యటనను పకడ్బందీగా నిర్వహించేందుకు శనివారం ఉదయం నుంచి జిల్లా యంత్రాంగం మొత్తం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కలెక్టర్ నిశాంత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డీవో శ్రీనివాసులు, రాయచోటి తహసీల్దార్ నరసింహకుమార్, చిన్నమండెం తహసీల్దార్ నరసింహులు, ఎస్బీ సీఐ రాజారమేశ్ ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాలను పరిశీలించి ఎంపిక చేశారు. ఇందులో మండల కేంద్రానికి దగ్గరలో కడప-బెంగళూరు జాతీయ రహదారి ఆనుకొని దేవపట్ల రోడ్డు క్రాస్ వద్ద ఉన్న సిరికల్చర్ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి దిగే హెలిప్యాడ్ స్థలాన్ని ఎంపిక చేశారు. అలాగే మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వెనుక ఉన్న ప్రభుత్వం నిర్మించిన ఇంటి నిర్మాణాల్లో పేదలందరికీ ఇళ్లు, గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా హేమలత, ముంతాజ్‌బేగంలకు నూతనంగా నిర్మించిన ఇంటి తాళాలను సీఎం చేతుల మీదుగా ఇవ్వనున్నట్లు తెలిసింది. అనంతరం దేవగుడిపల్లి, బాహూజీనగర్ కాలనీ మధ్యలో కడప-బెంగళూరు జాతీయ రహదారి ఆనుకుని ఉన్న ప్రదేశంలో బహిరంగ సభకు ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారు.

1200 మంది ఓటర్లు దాటిన పీఎస్‌లను విభజించాలి

- సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి

మదనపల్లె టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె నియోజకవర్గంలో 1200 మంది ఓటర్లు దాటిన పోలింగ్ స్టేషన్‌లను విభజించాల్సిందేనని సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి తెలిపారు. శనివారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో బీఎల్‌వోలు, రాజకీయ పార్టీ నేతలతో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 260 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 65 పోలింగ్ కేంద్రాల్లో 1200 మందికి పైగా ఓటర్లు ఉన్నారన్నారు. ఈసీ ఆదేశాల మేరకు ఈ పోలింగ్ కేంద్రాలను విభజించి 1200 మంది ఓటర్లు మాత్రమే ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఉన్నాయా, లేవా బీఎల్‌వోలు పరిచూసుకుని నివేదికలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎపిక్ డీటీ రాఘవేంద్ర, రాజకీయ పార్టీల నాయకులు బాలుస్వామి, జింకా వెంకటాచలపతి, రెడ్డిసాహెబ్, పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు



మదనపల్లె డివిజన్‌లో భారీ వర్షాలు కురవనున్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికతో మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డివిజన్‌లోని 11 మండలాల్లో వర్షాల కారణంగా అత్యవసర పరిస్థితి ఎదురైతే ప్రజలు 08571-231181 నెంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చన్నారు.





రక్తదానంతో ప్రాణదానం

- మెగా వైద్య శిబిరంలో ఎస్పీ
- రక్తదానం చేసిన ఎస్పీ ధీరజ్



రక్తదానం చేస్తున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

రాయచోటిటౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలను ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్లేనని, రోడ్డు ప్రమాదాలు, ప్రసవాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో రక్తం లేక ఎంతోమంది ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారన్నారు. ఆపదలో ఉన్న వారి అవసరాలు తీర్చాలన్న సంకల్పంతో ఎస్పీ పిలుపుతో స్ఫూర్తి పొందిన పోలీసు అధికారులు, సిబ్బంది 100 మందికిపైగా స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ఎస్పీతో పాటు రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, మదనపల్లె డీఎస్పీ ఎస్.మహేంద్ర, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు సహా పలువురు పోలీసు అధికారులు రక్తదానం చేసి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ మానవీయ సేవలో పాలు పంచుకున్న రాయచోటి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ కిరణ్‌కుమార్, ప్రభుత్వ వైద్యులు నవీన్‌కుమార్, శైలేష్, మహేశ్వర్‌రాజు, రామరాజు, నాగరాజు, మస్తాన్‌రావు, ప్రశాంతి తదితర వైద్య సిబ్బందికి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి, జిల్లాలోని పలువురు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, హోంగార్డు సిబ్బంది, వారి కుటుంబాలు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- సమావేశంలో కలెక్టర్, ఎస్పీ



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ ధీరజ్

రాయచోటి (నేతాజీ సర్కిల్), అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వరదలు భారీ వర్షాల విపత్తు నిర్వహణపై ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి వివిధ శాఖల జిల్ల అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు, మండల అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ అన్నమయ్య జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చిందని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను, పాఠశాలలను, వాగులు, వంకలు గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసే విధంగా చూడాలన్నారు. కుంటలు, చెరువులు 80 శాతం నిండిన చెరువులను గుర్తించి ఇరిగేషన్ శాఖ చెరువులకు గండి పడే ప్రదేశాలను గుర్తించి ఇసుక బస్తాలను మండల స్థాయిలో సిద్ధం చేసుకోవాలన్నారు. మండల స్థాయిలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని, ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, పోలీసు, అగ్నిమాపక అధికారులకు ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ గుంతలు, కాలువలు, వాగులు, వంతెనలు, నాళాల వద్ద, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి, డీఆర్వో మధుసూదన్‌రావు, అడిషనల్ ఎస్పీ మనోజ్‌రామ్‌నాథ్ హెగ్డే, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, డీపీవో రాధమ్మ, వ్యవసాయ శాఖాధికారి శివనారాయణ, డీఎంహెచ్‌వో సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, పశు సంవర్థకశాఖ, హార్టికల్చర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

27, 28న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు

- కలెక్టర్ నిశాంత్‌కుమార్

రాయచోటి (నేతాజీ సర్కిల్), అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో ఈనెల 27, 28న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ సెలవులు ప్రకటించాలన్నారు. ఈ ఉత్తర్వులను యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని తెలియజేశారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

రాయచోటి(నేతాజీ సర్కిల్), అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం (08561-293006) ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంట్రోల్ రూంలో 24 గంటలు సిబ్బంది ఉండేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. సహాయక చర్యల కోసం కంట్రోల్ రూంను సంప్రదించవచ్చునని తెలియజేశారు.

ప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్ తప్పనిసరి

- జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం



శిక్షణలో మాట్లాడుతున్న డీఈవో

రాయచోటిటౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్కౌట్ యూనిట్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. రాయచోటి పట్టణంలోని డైట్ కేంద్రంలో శనివారం నుంచి ప్రారంభమైన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్లకు 7 రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనిట్ లీడర్లనుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో పాటు దేశభక్తి, సామాజిక సేవా భావాలను పెంపొందించడానికి స్కౌట్ అండ్ గైడ్స్ తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కో-ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, ఎల్‌వోసీలు జయరాం, శివప్రసాద్, వెంకటేశ్వర్లు, శకుంతల, అబ్జర్వర్ కమల కన్నన్, అసిస్టెంట్ లీడర్ ట్రైనర్స్ రమణయ్య, లక్ష్మీకర్, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, గురునాధరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మార్ల ఓబుల్‌రెడ్డి, జిల్లాలోని 160 మంది అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

పెద్దచెరువుకు వెలిగల్లు నీరు




పెద్దచెరువుకు జలహారతి ఇస్తున్న గ్రామస్థులు, రైతులు

రామాపురం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హసనాపురం పంచాయతీలోని పెద్దచెరువుకు వెలిగల్లు ప్రాజెక్టు నీరు చేరుతోంది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాలతో మూడు రోజుల క్రితం కాలువల ద్వారా వెలిగల్లు నుంచి హసనాపురం పెద్దచెరువుకు నీరు మళ్లించడంతో శనివారం చెరువులోకి నీరు చేరుతోంది. దీంతో గ్రామస్థులు జలహారతి పట్టారు. ఎన్నికల సమయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తనను ఎమ్మెల్యేగా గెలిపించిన వెంటనే హసనాపురం పెద్దచెరువుకు వెలిగల్లు ప్రాజెక్టు నీరు అందిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అల్లాబకష్, నరసింహారెడ్డి, అన్నయ్య, రెడ్డిబాషా, రాజారెడ్డి, పక్కీరారెడ్డి, గంగిరెడ్డి, నిజాముద్దీన్, రైతులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య ప్రాజెక్టును పునర్నిర్మించాలి

- తుంగా లక్ష్మీనారాయణ, ఏబీ వెంకటేశ్వరరావు



అన్నమయ్య ప్రాజెక్టు వద్ద లక్ష్మీనారాయణ, ఏబీ వెంకటేశ్వరరావు తదితరులు

రాజంపేట/రైల్వేకోడూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట, కోడూరు ప్రాంతాలకు జీవనాడిగా పిలువబడే అన్నమయ్య ప్రాజెక్టును వెంటనే పునర్ నిర్మించాలని, గాలేరు-నగిరి రెండో దశ నిర్మాణ పనులను సత్వరమే చేపట్టాలని తాగునీటి ప్రాజెక్టుల అధ్యయనం ఆలోచనాపరుల వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం అన్నమయ్య ప్రాజెక్టును సాగునీటి ప్రాజెక్టుల విశ్లేషకులు తుంగా లక్ష్మీనారాయణ, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, రాష్ట్ర రైతు సేవా సంస్థ అధ్యక్షుడు అక్కినేని భవానీప్రసాద్, సెంటర్ ఫర్ లిబర్టీ అధ్యక్షుడు నల్లమోతు చక్రవర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి ఐదేళ్లు అవుతున్నా పునర్నిర్మాణంపై చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టును పునర్నిర్మాణం చేయాలన్నారు. గాలేరు-నగిరి కాలువను కడప నుంచి కోడూరు వరకు రెండో దశ నిర్మాణానికి నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మహేశ్, సీపీఎం నాయకులు రవికుమార్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ ఎస్.ఈశ్వరయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి కడప జిల్లాకు చెందిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన కుమారుడు వైఎస్ జగన్ ముఖ్యమంత్రులుగా పనిచేసినా గాలేరు-నగిరి సుజల స్రవంతి ప్రాజెక్టును పట్టించుకోలేదని విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, తుంగా లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం రైల్వేకోడూరు ఎన్‌జీవో హోంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు, కడప జిల్లాల్లో గాలేరు-నగరి ప్రాజెక్టు ఆగిపోవడానికి కారణాలపై ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతున్నామని తెలిపారు. దాదాపు 35 ఏళ్లయినా ప్రాజెక్టు పూర్తి కాకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నేత తుమ్మల రాధాక్రిష్ణయ్య, పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు, రైతు సంఘం నాయకులు మలిశెట్టి రాహుల్, మలిశెట్టి జతిన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పండుగోల మణి తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లెలో గంజాయి ముఠా..!

- పోలీసుల అదుపులో 40 మంది
- వివిధ పోలీస్‌స్టేషన్లలో విచారణ
- ఎక్కువ మంది వైసీపీ మద్దతుదారులు
- వదిలేయాలని పోలీసులపై ఒత్తిడి

7

ఆంధ్రజ్యోతి
ఉద్యోగ అవకాశములు
ఆంధ్రజ్యోతి దినపత్రిక ఆఫీసు ఎలక్ట్రికల్ విభాగం నందు కడపలో పనిచేయుటకు ఈ దిగువ తెలిపిన సిబ్బంది కావలెను.
ఎలక్ట్రికల్ ఇంజనీర్స్: ఇండస్ట్రియల్ మరియు ప్రింటింగ్ రంగంలో పి.ఎల్.సి. సర్క్యూట్స్ (P.L.C. Circuits) మరియు జనరేటర్, యూపియస్ (UPS) నందు కనీసం 5 సం. ల అనుభవం కలిగిన వారై ఉండాలి.
అర్హత : డిప్లొమా ఎలక్ట్రికల్, బి.టెక్ (EEE)
ఆసక్తి గల అభ్యర్థులు దిగువ చిరునామాలో 30-10-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 4.00 గం॥ల వరకు జరుగు ఇంటర్వ్యూకి బయోడేటా, 2 పాస్‌పోర్టు సైజు ఫోటోలు, విద్యార్హతలు, ఎక్స్‌పీరియన్స్‌కు సంబంధించిన ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో హాజరుకాగలరు.
అడ్రస్ : ఆంధ్రజ్యోతి కార్యాలయం (యూనిట్ ఆఫీస్) సర్వేనెం.: 137 & 138/3, చిన్నమాచుపల్లె, చెన్నూరు రోడ్. కడప. సెల్: 99854 11667



మదనపల్లెలో గంజాయి ముఠా..!

● పోలీసుల అదుపులో 40 మంది ● ఆయా పోలీస్‌స్టేషన్లలో విచారణ

● ఎక్కువ మంది వైసీపీ మద్దతుదారులు ● వదిలేయాలని పోలీసులపై ఒత్తిడి

మదనపల్లె, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మదనపల్లెలో గంజాయి ముఠా హల్‌చల్ చేస్తోంది. వీరిపై నిఘా పెట్టిన పోలీసులు అంచెలంచెలుగా 40 మందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మదనపల్లె వన్‌టౌన్, టూటౌన్, తాలూకా పోలీస్‌స్టేషన్, డీఎస్పీ బంగ్లా సహా కురబలకోట మండలం ముదివేడు పోలీస్‌స్టేషన్లకు వీరిని తిప్పుతూ పోలీసులు విచారణ చేస్తున్నారు. గంజాయి విక్రయదారులు, సరఫరా, వినియోగదారులు ఇందులో ఉన్నట్లు చెబుతున్నారు. మదనపల్లె పట్టణం సైదాపేట, బెంగళూరు బస్‌స్టాండు, ఇందిరానగర్, బసినికొండ, నక్కలదిన్నె, నీరుగట్టువారిపల్లె సహా కురబలకోట మండలం అంగళ్లు, తంబళ్లపల్లె ఏరియాలకు చెందిన నిందితులు, అనుమానితులు ఉన్నారు. వీరిలో పలు పార్టీలకు చెందిన ద్వితీయశ్రేణి నేతలు, కార్యకర్తలు, మద్దతుదారులు ఉండగా, ఎక్కువగా వైసీపీ వారే ఉన్నట్లు తెలిసింది. విచారణలో భాగంగా వీరందరినీ ఆయా పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పుతున్న క్రమంలో బాధితుల బంధువులు, కుటుంబీకులు, స్థానికంగా ఉన్న రాజకీయ నేతలు వీరిని గంజాయి చెర నుంచి విడిపించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రాజకీయ నేతలు పోలీసులపై ఒత్తిడి తెస్తున్నట్లు చెబుతున్నారు. అయితే పోలీసులు మాత్రం తమకున్న సమాచారంతో విచారణ మాత్రమే చేస్తున్నామని, ఇందులో పాతనేరస్తులు కూడా ఉన్నట్లు చెప్పి పంపుతున్నారు. బాధితులే కాదు, నిందితుల్లో కళాశాల విద్యార్థులు, నాటుసారా తాగేవారు, రోజువారీ కూలీలు, లారీడ్రైవర్లు ఉన్నారు. మరోవైపు వైసీపీ మద్దతుదారులు, కార్యకర్తలు పోలీసుల అదుపులో ఉన్నారు. వీరిని విచారించే క్రమంలో నిందితులిచ్చే సమాచారం ఆధారంగా విక్రేతలు, వినియోగదారులు, సరఫరాదారులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిందితుల విచారణలో చెప్పిన వివరాల మేరకు పోలీసులు...స్థానిక సైదాపేట, బెంగళూరు బస్టాండు ఏరియాల్లో కొందరి అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఆగ్రహించిన నిందితులు.. సమాచారం ఇచ్చారనే అనుమానంతో కొందరిపై దాడికి దిగినట్లు తెలిసింది. ఇలా పంచాయితీ చివరకు పోలీస్‌స్టేషన్ వరకూ వెళ్లడంతో స్థానికంగా ఉన్న ఓ ప్రజాప్రతినిధి వారిని వదిలేయాలని పోలీసులపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. విశాఖ, అరకు, కృష్ణ, విజయనగరం, తదితర ప్రాంతాల నుంచి గంజాయి సరఫరా చేస్తూ, కొందరు స్థానికంగా యువతకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వారిచ్చిన సమాచారం మేరకు పెద్దఎత్తున అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మదనపల్లె నుంచి టమోటాల సరుకులోడుతో వెళ్తున్న లారీలు తిరిగి వచ్చేటపుడు ఆ డ్రైవర్లతో మాట్లాడుకుని అక్కడి నుంచి ఇక్కడికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు గమనించిన పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లోని ఆయా ప్రాంతాల్లో గంజాయి వాడకం ఎక్కువైనట్లు చెబుతున్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ వ్యసనానికి అలవాటుపడి జీవితాన్ని చిత్తు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. పాఠశాలలు, కళాశాలలో గంజాయి విక్రయం, వాడడం, దానివల్ల కలిగే అనర్థాలపై పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు అవగాహనా సదస్సులు నిర్వహించినా చాపకిందనీరులా గంజాయి విక్రయాలు కుటీర పరిశ్రమగా విస్తరించడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. కలకడకు చెందిన ఓ వ్యక్తి దగ్గర 4 కేజీల గంజాయి దొరికింది. ఇతడి ద్వారా తీగ లాగితే డొంక కదిలినట్లు మదనపల్లె గంజాయి ముఠాను అరెస్టు చేసినట్లు తెలిసింది.

ఏరువాక సేవలు విస్తరించాలి



కంది పంటను పరిశీలిస్తున్న విస్తరణ సంచాలకులు శివనారాయణ

సీకేదిన్నె, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఏరువాక సేవలను విస్తరించి రైతుల అభివృద్ధికి పాటుపడాలని ఆచార్య ఎన్జీరంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివనారాయణ పేర్కొన్నారు. జిల్లాలో మూడవ రోజు పర్యటనలో భాగంగా ఏరువాక కేంద్రాన్ని శనివారంసందర్శించి అక్కడ జరుగుతున్న సాంకేతిక కార్యక్రమాల అమలు, విస్తరణ కార్యక్రమాల ప్రగతి, రైతులకు అందజేస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జమాల్‌పల్లి గ్రామంలో వరి పంటను పరిశీలించి అందులో లోపాలు గుర్తించి రైతులకు సమగ్ర చర్యలు, సూచనలు ఇచ్చారు. అనంతరం మైదుకూరు మండలం అన్నలూరు గ్రామంలో సాగు చేస్తున్న వరి, కంది పంటలను సందర్శించి క్షేత్రస్థాయిలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ క్రిష్ణప్రియ, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీల దొంగ అరెస్టు



బ్యాటరీ దొంగను చూపుతున్న సీఐ, ఎస్ఐ

ఎర్రగుంట్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆపివున్న లారీల నుంచి బ్యాటరీలను చోరీచేసే దొంగల ముఠాను ఎర్రగుంట్ల పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకెళితే.... ఎర్రగుంట్ల మున్సిపాలిటీ ప్రొద్దుటూరు బైపాస్‌రోడ్డులో ఈ నెల 21న తన లారీ ఆపి ఉండగా రెండు బ్యాటరీలను చోరీ చేసినట్లు చిలమకూరుకు చెందిన ఫక్రుబాష పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సీఐ కే.విశ్వనాథరెడ్డి, ఎస్ఐ నాగ మురళి పోట్లదుర్తి-ఆర్టీపీపీ రోడ్డులో శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. బ్యాటరీల చోరీకి పాల్పడే బుక్కే రవీంద్రనాయక్‌ను అనుమానాస్పదంగా ఉండడంతో అరెస్టు చేసినటు తెలిపారు. అతని వద్ద నుంచి రూ.60వేలు విలువ చేసే నాలుగు బ్యాటరీలు, రూ.3లక్షల విలువచేసే షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జమ్మలమడుగు మండలం బొమ్మేపల్లె తాండకు చెందిన బుక్కే నాయక్ వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేసే వాడని, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, దువ్వూరు, పెద్దముడియం, ఎర్రగుంట్ల తదితర ప్రాంతాల్లో మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి చోరీలకు పాల్పడినట్లు తెలిపారు.

దొంగతనం కేసులో ఇద్దరు...



విలేకరుల సమావేశంలో వెల్లడిస్తున్న పోలీసులు

పులివెందుల అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): తొండూరు, ఇతర మండలాల్లో దొంగతనాల కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తొండూరు ఎస్ఐ మద్దిలేటి తెలిపారు. నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం గోవిందిన్నె గ్రామానికి చెందిన హిదయతుల్లా, జమ్మలమడుగు బీసీ కాలనీకి చెందిన గైబుసావల్లి చెడు వ్యవసనాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తుంటారు. ఈ క్రమంలో ఈనెల 21వ తేదీ మల్లేల గ్రామంలోని మసీదులోని హుండీని పగలగొట్టి రూ.30వేలు నగదు చోరీ చేశారు. శుక్రవారం భద్రంపల్లి క్రాస్‌లో అనుమానాస్పదంగా ఉండగా అరెస్టు చేసి, విచారణ చేయగా దొంగతనానికి సంబంధించి వివరాలు బయటపడినట్లు తెలిపారు. కొన్ని నెలల క్రితం ప్రకాశం జిల్లా అర్థవీడు, పులివెందుల, మైలవరం, తొండూరు మండలాల్లో పలు ఆలయాల్లో హుండీలు పగలగొట్టి నగదు చోరీ చేసినట్లు తేలిందన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కడప క్రైం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కడప టూటౌన్ పరిధిలో ఇంట్లో వారితో గొడవపడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అదే సమయంలో అటుగా వచ్చిన ట్రాఫిక్ ఎస్ఐ సకాలంలో అంబులెన్స్ రప్పించి హాస్పిటల్‌కు తరలించారు. వివరాలిలా.. శుక్రవారం అర్ధరాత్రి 2గంటల సమయంలో నైట్‌రౌండ్స్‌లో విధుల్లో ఉన్న ఎస్ఐ జయరాముడు టూటవున్ పరిధిలో వెళుతున్న దారిలో జియారాఫంక్షన్ హాలు సమీపంలోని ఓ ఇంట్లో పీరుల్లా (29) అనే వ్యక్తి మద్యం మైకంలో ఇంట్లో వారితో గొడవపడి కొబ్బరినూనె, సన్‌స్క్రీన్ లోషన్ తాగేశాడు. ఆపై ఇంట్లోని అద్దాన్ని చేతితో కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం అంబులెన్స్ కోసం రోడ్డుపై ఉండడం గమనించిన ఎస్ఐ జయరాముడుకు విషయం తెలపడంతో వెంటనే 108కు ఫోను చేసి అంబులెన్స్ తెప్పించి రిమ్స్‌కు తరలించే ఏర్పాటు చేశారు.

వైద్యం వికటించి వివాహిత మృతి

బ్రహ్మంగారిమఠం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చెంచయ్యగారిపల్లెలో శనివారం సాయంత్రం వైద్యం వికటించి బాలగాని రమాదేవి(43) అనే వివాహిత మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వారి కథనం మేరకు... రమాదేవి అనారోగ్యంగా ఉండడంతో గ్రామంలోని ఓ ఆర్ఎంపీ వైద్యుడికి చూపించుకోవడానికి వెళ్లగా ఆయన ఇంజక్షన్ ఇవ్వడంతో మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు మృతురాలి భర్త బ్రహ్మగారిమఠం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శివప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డబ్బులు స్వాహా చేశాడని ఫిర్యాదు

పోరుమామిళ్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పోరుమామిళ్లలోని జైకిసాన్ జంక్షన్ మేనేజర్ మల్లాల నారాయణరెడ్డి రైతుల నుంచి వసూలు చేసిన డబ్బులు స్వాహా చేశాడని కంపెనీ సిబ్బంది ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లాకు చెందిన నారాయణరెడ్డి రైతుల నుంచి వసూలు చేసిన అమౌంట్‌లో కొంత మొత్తం బ్యాంకులో జమచేసి మిగిలిన రూ.7,55,592 స్వాహా చేశాడని ఆడిట్లో తేలింది. దీంతో అతనిపై ఆ కంపెనీకి చెందిన టి.శ్రీను అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పుష్పగిరి క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తాం

● దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

వల్లూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పుష్పగిరిక్షేత్రానికి పూర్వ వైభవం వచ్చేలా.. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి ఆహ్వానం మేరకు పుష్పగిరిక్షేత్రాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా దేవస్థాన ఈవో శ్రీనివాసులు, ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీరాజ్యాలక్ష్మి సమేత చెన్నకేశవ, సంతాన మల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుష్పగిరికి సంబంధించి సమస్యలను దేవదాయ రీజనల్ జాయింట్ కమిషనరు ఆజాద్ చంద్రశేఖర్‌తో పాటు స్థానిక భక్తులు మంత్రికి వివరించారు. పెన్నానది ఉధృతంగా ప్రవహించే సమయంలో పుష్పగిరి కొండపైన ఉన్న చెన్నకేశవుని దర్శించుకోవాలంటే కష్టంగా ఉంటుందని, ఇక్కడ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. అలాగే పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఆర్కియాలజీ కమిషనరుతో మాట్లాడారు. వంతెన నిర్మాణానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు యువనేత రితీష్‌రెడ్డి ఎమ్మెల్యే చైతన్యరెడ్డి, పుత్తా నరసింహారెడ్డిలను ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీవాణి, ఎంపీడీవో రఘురాం, టీడీపీ మండలాధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు క్రిష్టారెడ్డి, రమణారెడ్డి, జయసుబ్బారెడ్డి, శివశంకర్‌రెడ్డి, రమణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, శివారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, దేవదాయ, పురావస్తుశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఆనం, ఎమ్మెల్యే చైతన్యరెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, రితేశ్‌రెడ్డిలను ఆశీర్వదిస్తున్న అర్చకులు

ప్రకృతి వ్యవసాయం రైతుకు లాభం



మాట్లాడుతున్న శివనారాయణ

రాయచోటిటౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం సాగుతో రైతుకు లాభం, మనిషికి ఆరోగ్యంతో పాటు భూమికి మేలు జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని సుద్దలవాండ్లపల్లె రోడ్డులో గల ప్రకృతి వ్యవసాయం జిల్లా కార్యాలయంలో రెండో రోజు జరిగిన ఎంఎఫ్‌టీ శిక్షణా కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటమోహన్, వ్యవసాయాధికారి శివనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మాట్లాడుతూ ఎఫ్ఎంటీలుగా ఎంపికైన ఏపీ సీఎన్ఎఫ్ క్యాడర్ సభ్యులు తమ పొలాల్లో 365 రోజుల గ్రీన్ కవరేజ్ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం సాగు పద్ధతిని అనుసరించి భూమి సారవంతాన్ని పెంచుకోవాలని సూచించారు. అలాగే ఏటీయం మోడల్ అమలు చేసి నెలకు రూ.25 వేల నుండి రూ.30 వేల వరకు ఆదాయం పొందవచ్చునన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్థాయి, మండల స్థాయి సీనియర్ ఏపీసీఎన్ఎఫ్ క్యాడర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

నగల బ్యాగును పోగొట్టుకున్న వృద్ధ దంపతులు

● సీసీ కెమెరాల సాయంతో అప్పగింత



బాధితులకు వస్తువులు అప్పగిస్తున్న సీఐ ఓబులేసు

కడప క్రైం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆటోలో వెళుతూ రూ.8లక్షల విలువైన బంగారు, వెండి నగలున్న బ్యాగును పోగొట్టుకొని వృద్ధ దపంతులు బస్సు ఎక్కారు. ఆ వెంటనే గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇందుకు స్పందించి కేవలం గంటలోనే తిరిగి అప్పగించి శభాష్ పోలీస్ అంటూ ప్రజలచే అభినందనలు అందుకున్నారు చిన్నచౌకు పోలీసులు. వివరాలిలా.. కడప నగరం శ్రీనగర్ కాలనీలో నివాసం ఉన్న దాసరి సంటెన్న (65), దాసరిగంగులమ్మ (60) దంపతులు శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో వారి మనవడితో కలిసి నంద్యాలలో ఉన్న కుమారుడు డాక్టర్ రమేశ్ ఇంటికి వెళ్లడానికి ఇంటి వద్ద నుంచి ఆటోలో బస్టాండుకు చేరుకున్నారు. అప్పటికే స్టాండులో బస్సు పోయేందుకు సిద్ధంగా ఉండడంతో గాబరాగా బంగారాన్ని ఉంచిన బ్యాగును ఆటోలో మరిచిపోయి బస్సు ఎక్కారు. కొంత సేపటికి బ్యాగు లేదనే విషయాన్ని గుర్తించిన ఆ దంపతులు బస్టాండు అవుట్‌పోస్టులో ఉన్న కానిస్టేబుల్ రవిప్రకాశ్‌రెడ్డిని ఆశ్రయించారు. వెంటనే విషయాన్ని చిన్నచౌకు పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టరు ఓబులేసుకు తెలుపగా సిబ్బందిని అప్రమత్తం చేశారు. కానిస్టేబుల్ రవిప్రకాశ్‌రెడ్డి, బ్లూకోల్ట్స్ సిబ్బంది ఆర్టీసీబస్టాండు పరిసర ప్రాంతాల్లో సీసీ ఫుటేజీలను పరిశీలించి ఆటోను పాత బైపాస్ రోడ్డులో గుర్తించి మొత్తం 8 తులాలు బంగారు, 15 తులాల వెండి ఆభరణాలు ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చిన్నచౌకు ఇన్‌స్పెక్టరు ఓబులేసు ఆధ్వర్యంలో వృద్ధ దంపతులకు అప్పగించారు. దీంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

భార్యాభర్తలు కలిసి ఉంటామన్నందుకు...

● కౌన్సెలింగ్ కేంద్రం వద్ద పెద్దల రభస

కడప ఎన్టీఆర్ సర్కిల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): భార్యాభర్తలు కలిసి ఉంటామన్నందుకు దాడికి పాల్పడిన ఘటన శనివారం కలెక్టరు కార్యాలయంలోని డీ బ్లాక్‌లో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి వివరాలిలా.. ముద్దనూరు మండలం కొర్రపాడుకు చెందిన అమ్మాయికి అదే మండలం ఓబులాపురానికి చెందిన అబ్బాయికి ఆరు నెలల కింద పెద్దల అంగీకారం మేరకు వివాహం జరిగింది. ఇంతలో చిన్నపాటి సమస్య రావడంతో వీరి పంచాయతీ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటరుకు చేరింది. ఈ క్రమంలో దంపతులకు కౌన్సెలింగ్ ఇచ్చి సర్దుబాటు చేశారు. కానీ అబ్బాయి తరఫు వారు నిరాకరించారు. తమ మాట వినాలంటూ రచ్చ చేయడంతో పాటు అబ్బాయిపై దాడికి పాల్పడ్డారు. దీంతో పోలీసులు వారందరినీ పోలీసు స్టేషన్‌క తరలించి దాడికి పాల్పడిన వారిని మందలించి పంపించారు.

మహిళ అదృశ్యం



సిద్దవటం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళ మిస్సింగ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు. మండ లంలోని డేగనవాండ్లపల్లె గ్రామానికి చెందిన అమ్మన్ని (59)కి మతిస్థిమితం సరిగా లేదు. ఈనెల 22న మధ్యాహ్నం 2 గంటల సమయంలో పశుగ్రాసం కోసం పెన్నానది సమీపాన ఉన్న పొలా ల్లోకి వెళ్లి తిరిగి రాలేదని ఆమె కుమారుడు పెనల మల్లికార్జున పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

అధ్యాపకురాలు మహేశ్వరి ఆత్మహత్య



ప్రొద్దుటూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూ రు మండలం ఈశ్వర్‌రెడ్డి నగర్‌కు చెందిన పల్లా మహేశ్వరి (26) అనే యువతి ఇంట్లో ఉరి వేసు కొని ఆత్మహత్య చేసు కున్న ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మహేశ్వరి చాపాడు మండలం పల్లవోలు వద్ద గల ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తోంది. మహేశ్వరి చిన్నప్పుడే అమ్మానాన్న చనిపో యారు. దీంతో ఆమె అక్క వనితతో కలిసి తాత దగ్గర పెరి గారు. ఇద్దరు ఇంజనీరింగ్ చదివారు. వనితకు మూడు నెలల క్రితం వివాహం కావడంతో హైదరాబా దులో ఉంటోంది. దీంతో ఒంటరి తనం భరించలేక మాన సికంగా కలతచెంది ఇంట్లో వున్న మేడపై గల రేకుల గదిలో పైపు లకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు అక్క వనిత వన్‌టౌన్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. వన్‌టౌన్ ఎస్ఐ సంజీవ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరివేసుకొని సచివాలయ ఉద్యోగిని మృతి



మల్లీశ్వరి (ఫైల్ ఫొటో)

బద్వేలుటౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): బద్వేలు పట్టణంలోని కోటిరెడ్డినగర్‌లో భర్త రామనరసారెడ్డితో కలసి నివశిస్తున్న మన్యం మల్లీశ్వరి(28) అనే సచివా లయ ఉద్యోగిని శనివారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బంధువుల వివరాల మేరకు.. బి.కోడూరు మండలం తంగేడుపల్లె సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా మల్లీశ్వరి విధులు నిర్వహిస్తుండేది. భర్త రామనరసారెడ్డి రామాపురంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. వీరికి మూడేళ్ల క్రితం వివాహమైంది. ఏమైందో ఏమో తెలియదుకానీ మల్లీశ్వరి విధులు ముగించుకొని శనివారం సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చింది. భర్త ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు వేసి ఉండటంతో అనుమానం వచ్చి డోర్‌ను పగుల కొట్టి చూశాడు. అయితే అప్పటికే ఫ్యాన్‌కు ఉరివేసుకున్న భార్యను చూసి విలవిలాడిపోయాడు. వెంటనే స్థానికు లకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




మల్లీశ్వరి మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువు

పారదర్శకంగా బాస్కెట్‌బాల్ ఎంపికలు

కడప స్పోర్ట్స్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కడప నగరంలోని డీఎస్సీ మైదానంలో శనివారం బాస్కెట్‌బాల్ ఎంపికలు జరిగాయి. జిల్లాలో క్రీడాకారులు దాదాపు 150 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ వి.చంద్రావతి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఇజ్రాయిల్, సుబ్బయ్య, గణేశ్, విశ్వనాథ్, సుబ్బమ్మ, ఉమా, సుభద్ర పాల్గొన్నారు.

సీబీఐటీ సీఎస్ఈ విభాగానికి ఎన్‌బీఏ గుర్తింపు

చాపాడు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు సీబీఐటీ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్ (ఎన్‌బీఏ) వర్తిస్తుందని ఎన్‌బీఏ బోర్డు తెలిపింది. ఈ గుర్తింపు 2028 వరకు కొనసాగుతుందని కళాశాల చైర్మన్ వి.జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ గుర్తింపు పట్ల చైర్మన్‌తో పాటు సీఈవో వి.లోహిత్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్, అడ్మిన్ డాక్టర్ జి.శ్రీనివాసులరెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.శృతి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం హర్షం వెలిబుచ్చారు.



10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్
చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్: 90105 01122.
Ajc-249750

WANTED
జిరాక్స్ ఆపరేటర్, కంప్యూటర్ ఆపరేటర్ (తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ అనుభవం కలవారు కావలెను.) Kadapa Locals Only. Cell : 62815 10785
Ajc-249746

3 నెలల్లో డిగ్రీ
LLB / BL / BED / MED / D-PHARMACY (BPT) B.TECH / PHD - Exams:- December - 26, Cell : 79937 62415
Ajc-000

LOSS OF PASSPORT
I,SHAIK DANDU MASTAN S/o Shaik Dandu Kareem, R/o20/189-1, Near Municipal Corporation Main High School, Masapeta, Kadapa,YSR Dist., A.P. My original Passport No.R2811545 was lost by me at Machupalli Bus Stand Area, Kadapa.If anyone found plz call me 6304193116
AJC-258604

TOLET-COMMERCIAL
హాస్టల్స్/హాస్పిటల్స్‌కు అనువైన 12 B/R విత్‌అటాచ్ బాత్‌రూమ్స్ 1&2 ఫ్లోర్లుఅద్దెకు కలదు, చుట్టుగుంట సెంటర్ సిగ్నల్స్ దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. ✆ 94905 11849
AJB-235771

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 246967

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189


పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

చెరువు అలుగులను పరిశీలించిన తహసీల్దార్

రామాపురం, అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): ఈర్లకుంట చెరువు అలుగులను శనివారం తహసీల్దార్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఇరిగేషన్ ఏఈ మహబూబ్‌బాషా, ఆర్ఐ సమ్మత్‌ఖాన్, వీఆర్‌వో రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండలంలోని ప్రజలు, అధికారులకు కార్తీక మహోత్సవ శుభాకాంక్షలు
శరత్ కమల్, ప్రభుత్వ వైద్యాధికారి, నందలూరు
కార్తీక్ విశ్వనాథ్, ప్రభుత్వ వైద్యాధికారి, నందలూరు
వెంకటనారాయణ, సి.హెచ్.ఓ., నందలూరు
ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, నందలూరు.





ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండలంలోని ప్రజలు, అధికారులకు
కార్తీక మహోత్సవ శుభాకాంక్షలు
బి. సురేష్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి
నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయితీ, నందలూరు మండలం



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

● వరద ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ ● అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి

రైల్వేకోడూరు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లాలో మొంథా తుఫాను నేపథ్యంలో ఈనెల 26 నుంచి 29 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ నిషాంత్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని వరద ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. గుంజననది సమీపంలో ఉన్న నరసరాంపేట, రెడ్డివారిపల్లె ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ అమర్‌నాథ్ ను కలెక్టర్ ఆదేశించారు. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాలలో వరద ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో అధికారులు చర్యలు ప్రారంభించాలన్నారు. నియోజక వర్గం లోని చెరువులు, వంకలు, వాగులు, నదులు ఎక్కడెక్కడ ఉన్నాయి, వాటిలో ప్రస్తుతం ఏ స్థాయిలో వరద నీరు ఉంది, వర్షాలు కురిసినప్పుడు ఎలాంటి ప్రభావాలు ఉంటాయి. ప్రమాదాలు సంభవించక ముందే తీసు కోవాల్సి జాగ్రత్తలు గురించి కలెక్టర్ చర్చించారు. వర్షాలు పడే సమయంలో కరెంట్ స్విచ్‌బోర్డుల వద్ద ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను నదుల వద్దకు పంపరాదని, ప్రజలు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని సూచించారు. నరసరాంపేట, గాండ్లవీధి, ధర్మాపురం ప్రాం తాలకు చెందిన ప్రజలకు ముందస్తుగా సహాయక చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రెడ్డివారిపల్లె తాత్కాలిక రోడ్డును పరిశీలించారు. రాజంపేట సబ్ కలెక్టర్ భావన, రైల్వేకోడూరు తహసీల్దార్ కోనేటి అమర్‌నాథ్, సీఐ హేమసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో కంట్రోల్ రూమును పరిశీలన: వాతావరణ శాఖ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో రాజంపేట సబ్‌కలెక్టర్ కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమును శనివారం కలెక్టర్ నిశాంత్‌కుమార్, సబ్‌కలెక్టర్ భావనతో కలిసి పరిశీలించారు. అనంతరం పుల్లంపేటకు వెళ్లారు.



రైల్వేకోడూరు: అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్

నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లొద్దు

నదీ పరివాహక ప్రాం తాలకు ప్రజలు వెళ్లవద్దని రాజంపేట సబ్‌కలెక్టర్ భావన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 9441344273)కు సమాచారం అందించాలని కోరారు.

రెవెన్యూ డివిజనల్ ఆఫీస్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు: రాయచోటి(నేతాజీసర్కిల్), అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా తుఫాన్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాయచోటి రెవెన్యూ డివి జనల్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ డివిజ నల్ కార్యాలయ అధికారులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు ప్రజలకు సహకారం అందిస్తున్నారు. ఆర్డీవో కార్యాలయం 89779 42408, 9182089362, రాయచోటి 8523078182, రామాపురం 94416 36606, లక్కిరెడ్డిపల్లె 9849069519, చిన్నమండెం 9908803304, సంబేపల్లె 9182069958, పీలేరు 7013871702, కలకడ 8897586910, గుర్రంకొండ 9581992973, కేవీపల్లి 9490729836, గాలివీడు 9000177535 ఈ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

నందలూరు: ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో కేఆర్ఎం ప్రసాద్, తహసీల్దారు అమరేశ్వరి శనివారం పేర్కొన్నారు.

ఓబులవారిపల్లె : ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో విజయరావు సూచించారు.

లక్కిరెడ్డిపల్లె: ఏదైనా సమస్య వస్తే 970524545, 9000868682కు సంప్రదించాలని తహసీల్దార్ క్రాంతికుమార్ తెలిపారు.

భారీ వర్షాలకు జాగ్రత్త

రాయచోటి: ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో కరీముల్లాబేగం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబేపల్లె మండలం తహసీల్దార్ కంట్రోల్ రూమ్ 9182068858ను సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు

సిద్దవటం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని శనివారం కడప డీసీహెచ్‌ఎస్ హిమదేవి పేర్కొన్నారు. శనివారం పరీక్ష చిత్రం(ఎక్సరే ప్లాంటు) గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 పడకల వైద్యశాలను 50 పడకల వైద్యశాలగా రూపుదిద్దుకునేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. వైద్యులు చిరంజీవిరెడ్డి, ప్రకాష్, మహిళా వైద్యురాలు జోష్న, తేజ, శివాని, ఫార్మసి, నాగరాజు, హెడ్ నర్సు అరుణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చెరువుల పరిశీలన

పుల్లంపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని చెరువులను దెబ్బతిన్న ఆనకట్టలను శనివారం అన్నమయ్య జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ వెంకట్రామయ్య పరిశీలించారు. పుల్లంగేరు ప్రవహించే నూకనపల్లె, ఎగువరెడ్డిపల్లె ఆనకట్టలు దెబ్బతినడంతో పరిశీలించారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఏఈ నాగేంద్ర నాయక్‌ను ఆదేశించారు. టీడీపీ నాయకులు చంద్రశేఖర్‌నాయుడు, కేవీఎస్ యాదవ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వరద నీటిని పరిశీలించిన ఎమ్మెల్యే

నందలూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ గణపతినగర్, విద్యుత్‌నగర్‌లో ఇళ్లచుట్టూ చేరిన వర్షపు నీటిని శనివారం రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పరిశీలించారు. అవసరం మేరకు ఎంపీ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

కూలిన వేపచెట్టు - తప్పిన పెనుప్రమాదం

రైల్వేకోడూరు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చిట్వేలి రోడ్డు ధర్మాపురం వద్ద ప్రధాన రహదారికి పక్కనే ఉన్న భారీ వేప వృక్షం శుక్రవారం అర్ధరాత్రి కూలిపోయింది. చెట్టు పడే సమయానికి అక్కడ జనసంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వాహనాల రాకపోకలు, విద్యుత్ సరఫరాకు అధికారులు చర్యలు తీసుకున్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

రాజంపేట టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : రాయచోటిలో ఈనెల 26న నిర్వహించే మున్సిపల్ కార్మికుల రెండో మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలి రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఎన్జీవోహోం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించినట్లు ఆయన తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తిపై బైండోవర్

నందలూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : గొల్లపల్లె గ్రామంలో అనుమానంగా తిరుగుతున్న వ్యక్తిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతి గొల్లపల్లె గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని స్థానికులు అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారన్నారు.

మెరుగైన రవాణా సౌకర్యాలే లక్ష్యం

● ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్ (చిత్రంలో) ఇన్‌చార్జి ముక్కా

చిట్వేలి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ అరవ శ్రీధర్ అన్నారు. శనివారం పెద్దూరు గ్రామం నుంచి నగిరిపాడు మీదుగా జుట్టువారిపల్లె వరకు రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తారురోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తారురోడ్డు కోడూరు- చిట్వేలి రోడ్డుకు అనుసంధానం అవుతుందని, దీనిద్వారా స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, పాటూరు శ్రీనివాసులరెడ్డి, గుత్తి నరసింహ, మాదాసు నరసింహ, సుబ్రమణ్యం యాదవ్, వేణుగోపాల్‌రెడ్డి, సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

మద్యంలో నాణ్యత గుర్తింపు

రైల్వేకోడూరు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మద్యంలో నాణ్యత గుర్తించేలా ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, టీడీపీ ఇన్‌చార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. శనివారం రైల్వేకోడూరు ఎక్సైజ్ శాఖ రూపొందించిన క్యూ ఆర్ స్కానర్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొలకలచెరువులో నకిలీ మద్యం కుంభకోణం వెలుగుచూసిన వెంటనే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందన్నారు. రైల్వేకోడూరు ఎక్సైజ్ సీఐ తులసి, కూటమి నాయకులు బత్తిన వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under instructions from my client M/s Shriram Finance Limited, RAYACHOTY Branch. I issue the following notice. My client company intends to grant a loan facility to **Sri Maragani Chandraiah** S/o **M. Siddaiah** R/o Door No. 79/29, Venkatreddygaripalli, H/o Eguva Abbavaram Vandlapalli Village, Post, Rayachoty Mandal, Annamayya District under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions or any individual money lenders are hereby informed that if any objections regarding the said loan, the public shall inform in writing within Five days from the date of this notice for the below mentioned schedule property, otherwise it shall be deemed that there are no objection from anybody and any objections received after seven days will not binding upon my client's company for the below schedule property. **SCHEDULE OF PROPERTY:**-Annamayya Dist. erstwhile YSR Kadapa District, Rayachoty sub. Reg. Dist. Rayachoty Mandal at Rayachoty Village Fields in Sy.No. 433/1 an extent of 169.4 Square yards out of Ac. 0-07 cents out of Ac. 7-61 cents. **Bounded by:** East – Land of Gangireddy Venkatesu, West - Bandla Bata, North - Site of Maragani Chandraiah, South - Site retained by G. Anjaneyulu, G. Raja (Property covered in registered sale deed No. 1480/2016 (S.R.O. Rayachoty)

C. SUNIL KUMAR REDDY, B.A., B.L., ADVOCATE, Rayachoty, 9441738746

2 TON షెల్లర్ రైస్‌మిల్ బాడుగకు ఇవ్వబడును

మంచి రన్నింగ్ కండీషన్ వున్న 2 TON SURI రైస్‌మిల్, గోడౌన్, పార్కింగ్ సౌకర్యము గుర్రంకొండ గ్రామము, అన్నమయ్య జిల్లాలో కలదు. ఇది బాడుగకు ఇవ్వబడును. ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలెను.

Cell: 9440089871, 8106850525

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ లక్ష్మీప్రసాద్



డాక్టర్ లక్ష్మీప్రసాద్‌ను అభినందిస్తున్న సహచర వైద్యులు, సిబ్బంది

రాయచోటిటౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రాయచోటి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ లక్ష్మీప్రసాద్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డిని కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఎన్టీఆర్ వైద్య సేవలు పేదలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కాగా డాక్టర్ లక్ష్మీప్రసాద్ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ సివిల్ సర్జన్‌గా పని చేస్తున్నారు. ఈయన 1998లో వైద్య వృత్తిలో ప్రవేశించారు. 2008లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా పనిచేశారు. 2022లో ప్రొద్దుటూరులోని జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా పనిచేశారు.

వైభవంగా కోదండరామునికి స్నపన తిరుమంజనం

ఒంటిమిట్ట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఒంటిమిట్ట కోదండరామాలయంలో శనివారం స్నపన తిరుమంజనం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు వీణారాఘ వాచార్యులు, మనోజ్ కుమార్‌లు మూలవిరాట్‌లకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందుగా ఆలయ అధికారి హనుమంతయ్య సుగంధ ద్రవ్యాలను, పట్టువస్త్రాలను, పుష్పాలను అర్చకులకు అందజేశారు. స్వామి వారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

రైల్వేకోడూరు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి):మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని రైల్వేకోడూరు అర్బన్ సీఐ హేమసుందరరావు తెలిపారు. శనివారం రైల్వేకోడూరు రాయలసీమ విజ్‌డమ్ అకాడమీలో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

'అధైర్యపడవద్దు ఆదుకొంటాం'

సిద్దవటం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : చేనేత కార్మికులు అధైర్యపడొద్దని, ఆదుకుంటామని టీడీపీ అధ్యక్షుడు రాజశేఖర్‌యాదవ్ అన్నారు. మండలంలోని మాధవరం-1, ఉప్పరపల్లె పార్వతిపురం గ్రామాల్లో మగ్గాల్లోకి వర్షపునీరు భారీగా చేరుకోవడంతో నేతన్నలు లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మాధవరం గ్రామంలో శనివారం టీడీపీ నేతలు పర్యటించి చేనేత కార్మికుల సమస్యలపై పర్యటించారు.

'నిబంధనలు పాటించకుంటే చర్యలు'

రైల్వేకోడూరు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించడం లేదని, అలాంటి పాఠశాలలపై ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లతీఫ్ డిమాండ్ చేశారు. శనివారం రైల్వేకోడూరు రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

పాఠశాల తనిఖీ

చిట్వేలి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : చిట్వేలి మెయిన్ పాఠశాలను మండల విద్యాశాఖాధికారి-1 షేక్ ఖాజామొహిద్దిన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి అభివృద్ధికి, ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల లీగల్ సర్వీస్ అథారిటీ కమిటీ చైర్మన్, లక్కిరెడ్డిపల్లె సివిల్‌కోర్టు జడ్జి సీహెచ్ భరత్‌కమల్ అన్నారు. శనివారం వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు.

రామాపురం: బాలికలు, మహిళా చట్టాలు, హక్కులపె అవగాహన పెంచుకోవాలని లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్‌కోర్ట్ మెజిస్ట్రేట్ సీహెచ్ భరత్ పేర్కొన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలను శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.

సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

వీరబల్లి, అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): వీరబల్లి మండలం మట్లి సొసైటీ చైర్మన్‌గా నాగరాజు నాయుడు శనివారం ప్రమాణస్వీకారం చేశారు. డైరెక్టర్లుగా వెంకట్రమణ, అంజనేయులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండలంలోని ప్రజలకు
కార్తీక మహోత్సవ శుభాకాంక్షలు
కె.ఆర్.ఎం. ప్రసాద్ | సునీల్ కుమార్
ఎం.పి.డి.ఓ., నందలూరు | డిప్యూటీ ఎండిఓ నందలూరు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

రామాపురం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కొత్తరోడ్డు నారాయణపురం సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కుంచపు వెంకటస్వామి (60) అనే వ్యక్తి మృతి చెందగా వెంకటేశ్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు... వడ్లపల్లికి చెందిన వెంకటస్వామి, వెంకటేశు స్కూటర్‌లో కడప నుంచి ఇంటికి వస్తుండగా ఆగి ఉన్న లారీని స్కూటర్ ఢీకొంది. వెంకటస్వామి అక్కడికక్కడే మృతి చెందగా వెంకటేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని గాయపడిన వ్యక్తిని 108 వాహనం ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు. మృతునికి కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతుని శవపరీక్ష నిమిత్తం లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు.



ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
రాజంపేట - A.C.O.: 99854 11312 | రాయచోటి - A.C.O.: 63006 38887 | రాయచోటి - S.R.: 99858 65573 | రైల్వేకోడూరు - S.R.: 98854 12462 | D.C.M.: 99854 11184



మదనపల్లెలో గంజాయి ముఠా..!

● పోలీసుల అదుపులో 40 మంది ● ఆయా పోలీస్‌స్టేషన్లలో విచారణ

● ఎక్కువ మంది వైసీపీ మద్దతుదారులు ● వదిలేయాలని పోలీసులపై ఒత్తిడి

మదనపల్లె, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మదనపల్లెలో గంజాయి ముఠా హల్‌చల్ చేస్తోంది. వీరిపై నిఘా పెట్టిన పోలీసులు అంచెలంచెలుగా 40 మందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మదనపల్లె వన్‌టౌన్, టూటౌన్, తాలూకా పోలీస్‌స్టేషన్, డీఎస్పీ బంగ్లా సహా కురబలకోట మండలం ముదివేడు పోలీస్‌స్టేషన్లకు వీరిని తిప్పుతూ పోలీసులు విచారణ చేస్తున్నారు. గంజాయి విక్రయదారులు, సరఫరా, వినియోగదారులు ఇందులో ఉన్నట్లు చెబుతున్నారు. మదనపల్లె పట్టణం సైదాపేట, బెంగళూరు బస్టాండు, ఇందిరానగర్, బసినికొండ, నక్కలదిన్నె, నీరుగట్టువారిపల్లె సహా కురబలకోట మండలం అంగళ్లు, తంబళ్లపల్లె ఏరియాలకు చెందిన నిందితులు, అనుమానితులు ఉన్నారు. వీరిలో పలు పార్టీలకు చెందిన ద్వితీయశ్రేణి నేతలు, కార్యకర్తలు, మద్దతుదారులు ఉండగా, ఎక్కువగా వైసీపీ వారే ఉన్నట్లు తెలిసింది. విచారణలో భాగంగా వీరందరినీ ఆయా పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పుతున్న క్రమంలో బాధితుల బంధువులు, కుటుంబీకులు, స్థానికంగా ఉన్న రాజకీయ నేతలు వీరిని గంజాయి చెర నుంచి విడిపించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రాజకీయ నేతలు పోలీసులపై ఒత్తిడి తెస్తున్నట్లు చెబుతున్నారు. అయితే పోలీసులు మాత్రం తమకున్న సమాచారంతో విచారణ మాత్రమే చేస్తున్నామని, ఇందులో పాతనేరస్తులు కూడా ఉన్నట్లు చెప్పి పంపుతున్నారు. బాధితులే కాదు, నిందితుల్లో కళాశాల విద్యార్థులు, నాటుసారా తాగేవారు, రోజువారీ కూలీలు, లారీడ్రైవర్లు ఉన్నారు. మరోవైపు వైసీపీ మద్దతుదారులు, కార్యకర్తలు పోలీసుల అదుపులో ఉన్నారు. వీరిని విచారించే క్రమంలో నిందితులిచ్చే సమాచారం ఆధారంగా విక్రేతలు, వినియోగదారులు, సరఫరాదారులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిందితుల విచారణలో చెప్పిన వివరాల మేరకు పోలీసులు...స్థానిక సైదాపేట, బెంగళూరు బస్టాండు ఏరియాల్లో కొందరి అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఆగ్రహించిన నిందితులు..సమాచారం ఇచ్చారనే అనుమానంతో కొందరిపై దాడికి దిగినట్లు తెలిసింది. ఇలా పంచాయితీ చివరకు పోలీస్‌స్టేషన్ వరకూ వెళ్లడంతో స్థానికంగా ఉన్న ఓ ప్రజాప్రతినిధి వారిని వదిలేయాలని పోలీసులపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. విశాఖ, అరకు, కృష్ణ, విజయనగరం, తదితర ప్రాంతాల నుంచి గంజాయి సరఫరా చేస్తూ, కొందరు స్థానికంగా యువతకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వారిచ్చిన సమాచారం మేరకు పెద్దఎత్తున అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మదనపల్లె నుంచి టమోటాల సరుకులోడుతో వెళ్తున్న లారీలు తిరిగి వచ్చేటపుడు ఆ డ్రైవర్లతో మాట్లాడుకుని అక్కడి నుంచి ఇక్కడికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు గమనించిన పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లోని ఆయా ప్రాంతాల్లో గంజాయి వాడకం ఎక్కువైనట్లు చెబుతున్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ వ్యసనానికి అలవాటుపడి జీవితాన్ని చిత్తు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. పాఠశాలలు, కళాశాలలో గంజాయి విక్రయం, వాడడం, దానివల్ల కలిగే అనర్థాలపై పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు అవగాహనా సదస్సులు నిర్వహించినా చాపకిందనీరులా గంజాయి విక్రయాలు కుటీర పరిశ్రమగా విస్తరించడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. కలకడకు చెందిన ఓ వ్యక్తి దగ్గర 4 కేజీల గంజాయి దొరికింది. ఇతడి ద్వారా తీగ లాగితే డొంక కదిలినట్లు మదనపల్లె గంజాయి ముఠాను అరెస్టు చేసినట్లు తెలిసింది.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

అటవీ క్షేత్రాధికారి జయప్రసాద్ రావు



ముడుపులవేముల ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం

పీలేరు రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని పీలేరు రేంజ్ అటవీ క్షేత్రాధికారి జయప్రసాద్‌రావు తెలిపారు. శనివారం ముడుపులవేముల జడ్పీహైస్కూల్ ఆవరణలో కార్తీక వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపు నిచ్చారు. వాతావరణ కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతుండడంతో అతివృష్టి అనావృష్టి వంటి సమస్యలు ఉత్పన్నమౌతున్నాయని, ఈ ప్రభావం దేశ ప్రజల జీవన విధానంపై చూపుతోందన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను భాగస్వాములను చేయడం కోసం తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సబియాసుల్తానా, బీట్ అధికారులు టీ. రెడ్డిఆసియా, జగదీష్, చంద్రకళ, బేస్ క్యాంప్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భూమి కంపించిందని ఆందోళన

రామసముద్రం, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): సింగంవారిపల్లెలో భూమి కంపించిందని గ్రామస్తులు భయాందోళనలతో ఇళ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. శనివారం సాయంత్రం 6.54గంటలకు పల్లెలో భూమి 2సార్లు కంపించింది. పెద్ద పెద్ద శబ్దాలు వచ్చాయి. దీని వలన ఇళ్లలోని సామగ్రి కింద పడిపోయాయి. ప్రజలు భయభ్రాంతులకు లోనై ఇంటి నుంచి బయటికి వచ్చేశారు. అయితే ఇది పిడుగు పాటు శబ్దం అయి ఉంటుందని కొందరు గ్రామ సమీపంలోని క్వారి పేలుళ్ల వల్ల వచ్చిన శబ్దం అయి ఉంటుందని కొందరు లేదు ఇది భూకంపమే అని కొందరు అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తోంది.

తుఫాన్ సహాయక శిబిరం ఏర్పాటు

పెద్దతిప్పసముద్రం అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో కలెక్టర్ ఆదేశానుసారం తహసీల్దార్ కార్యాలయంలో తుపాన్ సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఉప తహసీల్దార్ విద్యాసాగర్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడితే పెద్దతిప్పసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో 9491675670 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే తక్షణం తగిన చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పెర్కొన్నారు. ప్రతి పంచాయతీలో రెవెన్యూ అధికారులు పర్యవేక్షిస్తున్నారని, ఏదైనా సమస్యలు ఏర్పడినచో తక్షణం సమాచారం అందించాలన్నారు. మండలంలో రెండు చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేవామన్నారు. మోడల్ స్కూల్, కందుకూరు జడ్పీహైస్కూల్‌లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎమస్యలు ఏర్పడితే పునరావాస కేంద్రాలకు తరలించి వారికి రక్షణ కల్పిస్తామన్నారు.

బ్యాటరీల దొంగ అరెస్టు



బ్యాటరీ దొంగను చూపుతున్న సీఐ, ఎస్ఐ

ఎర్రగుంట్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆపివున్న లారీల నుంచి బ్యాటరీలను చోరీచేసే దొంగల ముఠాను ఎర్రగుంట్ల పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకెళితే.... ఎర్రగుంట్ల మున్సిపాలిటీ ప్రొద్దుటూరు బైపాస్‌రోడ్డులో ఈ నెల 21న తన లారీ ఆపి ఉండగా రెండు బ్యాటరీలను చోరీ చేసినట్లు చిలమకూరు వాసి ఫక్రుబాష పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సీఐ విశ్వనాథరెడ్డి, ఎస్ఐ నాగ మురళి పోట్లదుర్తి- ఆర్టీపీపీ రోడ్డులో శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. బ్యాటరీల చోరీకి పాల్పడే బుక్కే రవీంద్రనాయక్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని నుంచి రూ.60వేలు విలువైన నాలుగు బ్యాటరీలు, రూ.3లక్షల విలువైన షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జమ్మలమడుగు మండలం బొమ్మేపల్లె తండాకు చెందిన బుక్కే నాయక్ వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేసేవాడని, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, దువ్వూరు, పెద్దముడియం, ఎర్రగుంట్ల తదితర ప్రాంతాల్లో మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి చోరీలకు పాల్పడినట్లు తెలిపారు.

దొంగతనం కేసులో ఇద్దరు...




విలేకరుల సమావేశంలో వెల్లడిస్తున్న పోలీసులు

పులివెందుల అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): తొండూరు, ఇతర మండలాల్లో దొంగతనాల కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తొండూరు ఎస్ఐ మద్దిలేటి తెలిపారు.నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం గోవిందిన్నె గ్రామానికి చెందిన హిదయతుల్లా, జమ్మలమడుగు బీసీ కాలనీకి చెందిన గైబుసావల్లి చెడు వ్యవసనాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తుంటారు. ఈ క్రమంలో ఈనెల 21వ తేదీ మల్లేల గ్రామంలోని మసీదులోని హుండీని పగులగొట్టి రూ.30వేలు నగదు చోరీ చేశారు. శుక్రవారం భద్రంపల్లి క్రాస్‌లో అనుమానాస్పదంగా ఉండగా అరెస్టు చేసి, విచారణ చేస్తే దొంగతనం వివరాలు బయటపడినట్లు తెలిపారు. కొన్ని నెలల క్రితం ప్రకాశం జిల్లా అర్ధవీడు, పులివెందుల, మైలవరం, తొండూరు మండలాల్లో పలు ఆలయాల్లో హుండీలు పగలగొట్టి నగదు చోరీ చేసినట్లు తేలిందన్నారు. కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

వైద్యం వికటించి వివాహిత మృతి

బ్రహ్మంగారిమఠం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చెంచయ్యగారిపల్లెలో శనివారం సాయంత్రం వైద్యం వికటించి వివాహిత బాలగాని రమాదేవి(43) మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వారి కథనం మేరకు... రమాదేవి అనారోగ్యంగా ఉండడంతో గ్రామంలోని ఓ ఆర్ఎంపీ వైద్యుడికి చూపించుకోవడానికి వెళ్లగా ఆయన ఇంజక్షన్ ఇవ్వడంతో మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త ఫిర్యాదుపై బ్రహ్మంగారిమఠం పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు.

సైబర్ క్రైమ్ నిందితుడు అరెస్టు



మణికందన్‌ను అరెస్టు చూపుతున్న సీఐ రాఘవరెడ్డి

వాల్మీకిపురం, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ వివాహితను వేధించిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. తమిళ నాడు రాష్ట్రం నీలగిరి జిల్లా ఊటీ మండలం కులిసోలై వాసి వి.మణికందన్ దివ్య అనే ఫేక్ ఐడీతో గుర్రంకొండలో ఓ వివాహితతో ఇన్‌స్టాగ్రాం అకౌంట్ ద్వారా పరిచయం ఏర్పరుచుకుని తరచూ మాట్లాడేవాడు. కొద్దిరోజుల క్రితం తాను అమ్మాయిని కాదని అని చెప్పడంతో ఆమె మణికందన్ అకౌంట్‌ను బ్లాక్ చేసింది. అయితే, ఆమె ఇన్‌స్టాగ్రాం ఐడీ ద్వారా సేకరించిన ఫోన్ నెంబరుకు కాల్ చేస్తూ తనతో మాట్లాడాలని వేధించ సాగాడు. ఆమె నిరాకరించడంతో సోషల్ మీడియా ద్వారా ఆమె ఫొటోలను సేకరించి, వాటిని మార్ఫింగ్ చేయడం, వాటిని ఆమె కుటుంబ సభ్యులకు పంపుతానని బెదిరించాడు. దీనికి తోడు రూ.5 వేలు ఫోన్ పే ద్వారా తనకు పంపాలని ఒత్తిడి చేశాడు. ఈ విషయమై బాధితురాలి కుటుంబీకులు పోలీసుల కు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదుచేశారు. దర్యాప్తు ప్రారం భించిన సీఐ రాఘవరెడ్డి సాంకేతిక పరమైన ఆధారాలతో నింది తుడు మణికందన్‌గా గుర్తించి, అరెస్టు చేసి వాయల్పాడు కోర్టులో హాజరు పరిచారు. సీఐ రాఘవరెడ్డి, సిబ్బంది గజేంద్ర, అబ్దుల్లా, లక్ష్మీపతి, మహేంద్రకుమార్, రెడ్డిప్రసాద్‌ను ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రశంసించారు. సీఐ మాట్లాడుతూ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, వాట్సప్ ఇతర సోషల్ మీడియా వెబ్‌సైట్ల ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు కానీ, బెదిరించినా కేసు నమోదు చేస్తామన్నారు.

పుష్పగిరి క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తాం

● దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



మంత్రి ఆనం, ఎమ్మెల్యే చైతన్యరెడ్డి, పుత్తా, రితేశ్‌రెడ్డిలను ఆశీర్వదిస్తున్న అర్చకులు

వల్లూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పుష్పగిరిక్షేత్రానికి పూర్వ వైభవం వచ్చేలా.. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి ఆహ్వానం మేరకు పుష్పగిరిక్షేత్రాన్ని మంత్రి సందర్శించారు. దేవస్థాన ఈఓ శ్రీనివాసులు, ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీరాజ్యాలక్ష్మి సమేత చెన్నకేశవ, సంతాన మల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుష్పగిరి సమస్యలను దేవదాయ రీజనల్ జాయింట్ కమిషనరు ఆజాద్ చంద్రశేఖర్, స్థానిక భక్తులు మంత్రికి వివరించారు. పెన్నానది ఉధృతంగా ప్రవహించే సమయంలో పుష్పగిరి కొండపైన ఉన్న చెన్నకేశవుని దర్శించుకోవాలంటే కష్టంగా ఉంటుందని, ఇక్కడ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. అలాగే పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన ఆర్కియాలజీ కమిషనరుతో మాట్లాడారు. వంతెన నిర్మాణానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రితో పాటు యువనేత రితీష్‌రెడ్డి ఎమ్మెల్యే చైతన్యరెడ్డి, పుత్తా నరసింహారెడ్డిని ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీవాణి, ఎంపీడీఓ రఘురాం, టీడీపీ మండలాధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు క్రిష్ణారెడ్డి, రమణారెడ్డి, జయసుబ్బారెడ్డి, శివశంకర్‌రెడ్డి, రమణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, శివారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, దేవదాయ, పురావస్తుశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమతోనే మదనపల్లెకు గుర్తింపు

● రూ.2.83 కోట్ల మగ్గం పరికరాల పంపిణీ



మగ్గం పరికరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాష

మదనపల్లె టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): చేనేత పరిశ్రమతోనే మదనపల్లెకు గుర్తింపు వస్తోందని ఎమ్మెల్యే షాజహాన్‌బాష అన్నారు. శనివారం కోళ్లబైలు పంచాయతీలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో రూ.2.82 కోట్ల విలువైన మగ్గం పరికరాలను చేనేత కార్మికులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. మదనపల్లెలో 20 వేల మంది చేనేత కార్మికులను ఆదుకుంటోందన్నారు. నాలుగు క్లస్టర్ల పరిధిలో సుమారు 1000 మంది కార్మికులను ఎంపిక చేసి వారికి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ.5.8 కోట్ల విలువ చేసే మగ్గం పరికరాలను మంజూరు చేయగా తొలి విడతగా 425 మందికి రూ.2.83 కోట్ల పరికరాలను పంపిణీ చేస్తున్నామన్నారు. చేనేత జౌళి శాఖ ఏడీ పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు 90 శాతం సబ్సిడీతో మగ్గం పరికరాలు పంపిణీ చేస్తున్నామని, మిగిలిన వారికి రెండో విడత పంపిణీ చేస్తామన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆర్.ఆంజనేయులు, చేనేత సంఘ నేతలు మోడెం సిద్దప్ప, నీలకంఠ, రాటకొండ శ్రీనివాసులు, కమలమర్రి కృష్ణ, బాలిమలి శేఖర్, రెడ్డి రాయల్, రమేశ్‌రెడ్డి, ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

నగల బ్యాగును పోగొట్టుకున్న వృద్ధ దంపతులు

● సీసీ కెమెరాల సాయంతో అప్పగింత



బాధితులకు వస్తువులు అప్పగిస్తున్న సీఐ ఓబులేసు

కడప క్రైం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆటోలో వెళుతూ రూ.8లక్షల విలువైన బంగారు, వెండి నగలున్న బ్యాగును వృద్ధ దపంతులు మరిచిపోయి బస్సు ఎక్కారు. కేవలం గంటలోనే తిరిగి అప్పగించి శభాష్ పోలీస్ అంటూ ప్రజలచే అభినందనలు అందుకున్నారు చిన్నచౌకు పోలీసులు. వివరాలిలా.. శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు కడప నగరం శ్రీనగర్ కాలనీ వాసి దాసరి సంటెన్న, దాసరిగంగులమ్మ దంపతులు వారి మనవడితో కలిసి నంద్యాలలో ఉన్న కుమారుడు డాక్టర్ రమేశ్ ఇంటికి వెళ్లడానికి ఇంటి నుంచి ఆటోలో బస్టాండుకు చేరుకున్నారు. అప్పటికే సిద్ధంగా ఉన్న బస్సు ఎక్కేందుకు గాబరాగా వెళుతూ బంగారాన్ని ఉంచిన బ్యాగును ఆటో వెనుక భాగంలో వదిలి బస్సు ఎక్కారు. కొంత సేపటికి బ్యాగు మరిచిపోయిన విషయాన్ని గుర్తించిన వారు బస్టాండు అవుట్ పోస్టు కానిస్టేబుల్ రవిప్రకాశ్‌రెడ్డిని ఆశ్రయించారు. విషయాన్ని చిన్నచౌకు పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టరు ఓబులేసుకు తెలపగా సిబ్బందిని అప్రమత్తం చేశారు. కానిస్టేబుల్ రవిప్రకాశ్‌రెడ్డి, బ్లూకోల్ట్ సిబ్బంది స్పందించి ఆర్టీసీ బస్టాండు పరిసర ప్రాంతాల్లో సీసీ ఫుటేజీలను పరిశీలించి ఆటోను పాత బైపాస్ రోడ్డులో గుర్తించి, మొత్తం 8 తులాలు బంగారు, 15 తులాల వెండి ఆభరణాలను చిన్నచౌకు సీఐ ఆధ్వర్యంలో వృద్ధ దంపతులకు అప్పగించారు. దీంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మదనపల్లె అర్బన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): రోడ్డుప్రమాదంలో గాయపడి తిరుపతిలో చికిత్స పొందుతున్న వెంకటరమణ (45) శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 7వ తేదీన ములకలచెర్వు మండలం, బురకాయలకోట గ్రామం, తుమ్మలవారిపల్లె వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయాలపాలైన వెంకటరమణను మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు. రమాదేవి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మదనపల్లె అర్బన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): బైక్ మీద వెళ్లుతూ అదుపుతప్పి చెట్టును ఢీకొని వ్యక్తి గాయాలపాలయ్యాడు. సీటీఎంకు చెందిన హోమియోపతి వైద్యుడు మదనపల్లె నుంచి బైక్‌పై సీటీఎంకు వెళ్లుతూ కొత్తవారిపల్లె గ్రామం, గుడిసేవారిపల్లె వద్ద బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొని గాయపడ్డాడు. స్థానికులు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రైతు బజారు కోసం స్థల పరిశీలన



పీలేరు రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పీలేరులో రైతు బజారు కోసం స్థలాన్ని పరిశీ లించినట్లు ఏడీఏ త్యాగరాజు తెలిపారు. శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తితో కలిసి రైతు బజారు ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ పట్టణ నడిబొడ్డున 46 సెంట్ల మార్కెట్ కమిటీ స్థలం అనుకూలంగా ఉందన్నారు. వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, డైరెక్టర్లు గోళ్ల కిషోర్ నాయుడు, కలప రవి, సెక్రెటరీ హరి పాల్గొన్నారు.

వెన్ను చూపని అమరవీరుడు రమేశ్

రామసముద్రం, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): వృత్తి ధర్మంలో వెన్ను చూపని అమరవీరుడు కానిస్టేబుల్ రమేష్ పోలీసులకు ఆదర్శ ప్రాయుడని కడప జిల్లా 11 వ బెటాలియన్ ఆర్ఐ రమణారెడ్డి తెలిపారు. అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా రామసముద్రం వాసి అమరుడు రమేష్ స్మారక దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ రమేష్ వృత్తి రీత్యా హైదరాబాద్‌లోని షాలిబండలో విధులు నిర్వహిస్తూ 2010 మే 14న ముష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయారని ఆయన గుర్తు చేశారు. శత్రువుల చేతిలో చనిపోతామని తెలిసినా రమేష్ వెన్ను చూపలేదన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, PEDDAMANGARI GUNASEKHARA REDDY (Old Name), S/o PEDDAMANGARI SUBRAMANYAM REDDY, R/at D.No. 2-54/A, Perumallapalli, Tirupati Rural, Tirupati Dist, AP, have changed my name to PEDDAMANGARI GUNASEKHAR REDDY (New Name). Henceforth, I shall be Called as PEDDAMANGARI GUNASEKHAR REDDY for all purposes.
AJT - 1757

CHANGE OF NAME
I, N.PRATHYUSHA (Old Name), D/o NARA GOPI KRISHNA, R/at D.No. 8-173/1F, New Balaji Colony, M.R. Palli, Tirupati Urban (M), Tirupati Dist, AP-517502, have changed my name to NARA PADMINI KRISHNA (New Name). Henceforth, I shall be known as NARA PADMINI KRISHNA for all purposes.
AJT - 1756

CHANGE OF NAME
I, V. AMMULU (Old Name), W/o V. SUNDHARAN, R/at D.No. 10-139, Mangalam Settipalli, Tirupati Urban (M), Tirupati Dist, AP– 517501, have changed my name to VEMURU SUBHADRA (New Name). Henceforth, I shall be known as VEMURU SUBHADRA for all purposes.
AJT - 1755

WANTED
Wanted Teachers primary all Subjects Sal:20K-25K. Higher Maths Sal: 35K-40K RTS Olympiad & IIT Schools, Mangalam,TPT Cell: 78931 13557
AJT - 2374

తుడా అప్రూవల్ ప్లాట్స్
పూర్తి డెవలప్మెంట్‌తో అన్ని డాక్యుమెంట్స్‌తో మీ సొంతం. తిరుపతి, వెంకటగిరి, నాయుడుపేట, రాజంపేట, రైల్వేకోడూరు. పరిసరాలలో అతి తక్కువ రేటుతో ప్లాటు 7 లక్షలు నుండి 30 లక్షలు అరకు స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర: 72073 20806
AJT -246100

FLAT FOR SALE
55 Lakhs , 2BHK, East Face, Postal Colony, Tirupathi. (Wood work + GST + Registration Extra). Cell: 96422 99369, 70957 01056.
AJT - 1754

REAL ESTATE
PLOTS | FLATS - APARTMENTS | HOUSES | VILLAS FOR SALE: LUCKY VENTURES- India's No.1 Real Estate Company! Cont. : 91145 61456.
AJT - 1751

NEUROLOGIST
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 239989

DISTANCE EDUCATION
Direct 10th, one sitting inter, degree, P.G చేయాలనుకుంటున్నారా! Online, Offline ద్వారా పాస్ చేయించబడును.సంప్ర: 83175 41400, తిరుపతి.
AJT - 246455

WANTED
ఈశ్వర్ ఏజెన్సీ చంద్రగిరి నందు పనిచేయుటకు అనుభవం గల టెలికాలర్స్ (M/F) కావలెను. జీతం 25K+More ఇన్సెంటీవ్స్. సెల్: 94410 74755
AJT -1679

WANTED
Wanted Teachers for Lower section All subjects.good communication skills. Experience 5 yrs. Contact : 99660 52499 / 88012 77691.
AJT - 1750

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 246967

వాటర్ ప్రూఫింగ్
స్లాబ్ లీకేజీలు, బాత్రూమ్ లీకేజీలు, వాటర్ ట్యాంక్ లీకేజీలు, గోడ చెమ్మలకు పగలకొట్టకుండా గ్యారెంటీగా వర్క్ చేయబడును. సంప్రదించండి. సెల్: 93465 40767
AJT -240225

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

కానగలకుంట చెరువు నీరు కృష్ణార్పణం


కానగలకుంట నుంచి హంద్రీ-నీవాలో కలిసిపోతున్న వర్షపు నీరు

బి.కొత్తకోట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): స్థానిక మదనపల్లి రోడ్డులోని పెద్దచెరువు, బెంగళూరు రోడ్డులోని కానగలకుంటచెరువు రెండూ కీలకమైనవి. ఈ రెండు చెరువుల్లోనూ నీరు వుంటే పట్టణం ప్రశాంతంగా వుంటుంది. అన్ని ప్రభుత్వ తాగునీటి పథకాలు నిర్విరామంగా పనిచేస్తాయి. ఇందులో కీలకమైన కానగలకుంట కబ్జాకు గురైందని ఓ వర్గం, ఒక్క అంగుళం కూడా కాలేదని మరో వర్గం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ చెరువుకు కొంత నీరు చేరింది. పట్టణంలోని కొందరు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నీటితరలింపుపై కృషి చేశారు. దీంతో కొద్దిరోజులు మోస్తరు నీరు కాల్వ వైపునకు చేరాయి. ఆయకట్టు రైతులు కూడా సంతోషించారు. అయితే చెరువు వెనుకభాగంలో వేసిన మట్టికట్టలు తెగిపోయాయి. ఇప్పటిదాకా కాల్వలోకి ప్రవేశించిన కృష్ణాజలాలు తిరుగుముఖం పట్టి మళ్లీ హంద్రీనీవా కాల్వలో కలుస్తున్నాయి. దీంతో క్రమంగా కానగలకుంట ఖాళీ అవుతోంది. ఈ విషయమై హంద్రీ-నీవా అధికారులు తగిన విధంగా స్పందించి నిధులు వెచ్చించడం, దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించే ప్రణాళికలు రచించడం చేయలేదని జనం వాపోతున్నారు. కానగల కుంటలో నీరు నిల్వ ఉండటం ఇష్టం లేని కొందరు వ్యక్తులు దీనికి అడ్డంకులు కల్పిస్తూ చోద్యం చూస్తున్నారని అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి నీరు నిల్వ వుండేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

'మొంథా' దృష్ట్యా జాగ్రత్తగా ఉండాలి

భారీవర్షాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయండి: జేసీ ఆదర్ష్ రాజేంద్రన్

గుర్రంకొండ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రాబోయే 'మొంథా' తుపాన్‌ను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ఉండి ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలకడ తహసీల్దార్ కార్యాలయంలో అధికారుల సమావేశంలో జేసీ మాట్లాడుతూ తుపాను దృష్ట్యా అధికారులు, సచివాలయ సిబ్బంది సెలవులు పెట్టవద్దని సూచించారు. అధికార యంత్రాంగం ప్రజలకు అవసరమైన తాగునీరు, విద్యుత్, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ముంపు ప్రాంతాలు, పాడుబడ్డ ఇళ్లల్లో ఉన్న ప్రజలను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. తహసీల్దార్ మహేశ్వరిబాయి, ఎంపీడీఓ భానుప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.


కలకడలో అధికారులకు సూచనలిస్తున్న జేసీ ఆదర్ష్ రాజేంద్రన్ - నిమ్మనపల్లిలో అధికారులతో డీఎల్‌పీఓ నాగరాజ

అప్రమత్తత అవసరం

నిమ్మనపల్లి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రానున్న మూడురోజులు భారీవర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలతో మండలంలోని అన్ని గ్రామాల్లోని అధికారులు అప్రమత్తంగా వుండాలని డీఎల్‌పీఓ నాగరాజ, ఎంపీడీఓ రమేష్ సూచించారు. శనివారం ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధికారులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి భారీవర్షాలపై నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారీ వర్షాలను దృషిలో పెట్టుకుని అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటల వద్దకు చిన్నపిల్లలు, ప్రజలు పోకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు చూడాలన్నారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలిజేయాలన్నారు. బాహుదా ప్రాజెక్టు నిండే అవకాశం వుందని నదీ పరివాహక ప్రాంతాల్లో దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మిధున్ చక్రవర్తి, ట్రాన్స్‌కో ఏఈ నాగరాజు, ఏపీఓ రమేష్, ఏపీఎం మురళి తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది అందుబాటులో ఉండాలి

కలికిరి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మొంథా తుపాన్‌పై అధికారులు అప్రమత్తంగా వుండాలని ఎంపీడీఓ భానుమూర్తి రావు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయ ఉద్యోగులందరూ అందుబాటులో వుండాలని, గ్రామాల్లో తుపాను ప్రభావం గురించి ఎప్పటికప్పుడు మండల కేంద్రానికి సమాచారం అందజేసేందుకు సిద్ధంగా వుండాలన్నారు. గ్రామాల్లోని చెరువులు, వంకలు, వాగుల వద్ద ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా మురు గునీటి కాల్వలు, తాగునీటి సరఫరా ట్యాంకులను క్లోరినేషన్ చేయించి శుభ్రపరచాలని పంచాయతీ కార్యదర్శుల ను ఆదేశించారు. ఆదివారం నుంచి బుధవారం వరకూ తుపాను ప్రభావం తీవ్రంగా వుంటుందన్న హెచ్చరికల నేపథ్యంలో సచివాలయ సిబ్బంది స్థానికంగా ఉండాలని స్పష్టం చేశారు. చెరువులు, రహదార్లకు నష్టం వాటిల్లిన పక్షంలో వెంటనే సమాచారం అందజేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకోవాలని ఆయన వివరించారు.

రహదార్లు భవనాలు, జలవనరులు, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు సచివాలయ సిబ్బందితో సంప్రదించాలని కోరారు.

ప్రవాహాలకు దూరంగా ఉండాలి

పెద్దమండ్యం, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): గ్రామస్తులు వరదనీటి ప్రవాహాలకు దూరంగా ఉండాలని తహసీల్దార్ తేజస్వి ప్రకటించారు. తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతూ రెండు రోజుల్లో ముంచుకొస్తున్న తుపాన్ పట్ల అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నీరు ఉధృతంగా ప్రవహించే ప్రాంతాలకు వెళ్లరాదన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా వరద నివారణ చర్యలు చేపట్టాలన్నారు. డీటీ రాజేష్ ఆర్‌ఐ భరత్, వీఆర్వోలు ఆంజనేయులు నాయక్, భరత్ నాయక్, మహమ్మద్ నవాజ్, మంజునాథరెడ్డి, విశ్వంభర నాయుడు, రెడ్డిశేఖర, హేమంబరనాయుడు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదపు అంచుల్లో బయ్యపురెడ్డి చెరువు

- లోతట్టు గ్రామాలకు పోలీసుల హెచ్చరికలు
- గ్రామాల్లో పలు రహదార్ల మూసివేత

కలికిరి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గుండ్లూరు గ్రామంలో వున్న బయ్యపురెడ్డి చెరువు ప్రమాదం అంచుల్లో వుంది. నెల రోజుల కిందట కురిసిన వర్షాలతో ఈ చెరువు మొరవపోతోంది. తాజాగా ఈ వారంలో చెరువుకు పై నుంచి వాగులు రావడంతో శనివారానికి చెరువు కట్ట తెగేందుకు సిద్ధంగా వుంది. మండలంలో కలికిరి పెద్దచెరువు తరువాత రెండోదైన బయ్యపురెడ్డిచెరువు ఆయకట్టు 120 ఎకరాల పైనే వుంది. ఇటీవలే జలవనరుల శాఖ ఆధ్వర్యంలో చెరువు కట్ట పటిష్ఠీకరణ పేరుతో పనులు చేశారు. అయితే కట్టపైన గ్రావెల్, మట్టి తెచ్చి నింపాల్సి వుండగా చెరువులోని మట్టితోనే సరిపెట్టేశారు. పోసిన మట్టిని గట్టిపరచడానికి రోలింగ్ చేయక పోవడంతోనే ప్రస్తుతం కట్ట పైనున్న మట్టి కొట్టుకుపోయి చెరువు తెగిపోయేందుకు సిద్ధంగా వున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కట్టపైన మట్టి కిందికి జారి పోవడంతో చెరువు నుంచి నీరు పెల్లుబుకుతూ బయటకు వస్తున్నాయి. ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులకు కూడా సమాచారమిచ్చినట్లు ఆయకట్టు రైతులు చెబుతున్నారు. వెంటనే అధికారులు అప్రమత్తం కావలసి వుంది. బయ్యపురెడ్డిచెరువు తెగిపోవడం ఖాయమనే ఉద్దేశంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. సీఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పోలీసులు గుండ్లూరు పరిసర గ్రామాల్లో మోహరించారు. చెరువు తెగే అవకాశముందని ప్రజలంతా అప్రమత్తంగా వుండాలని శనివారం రాత్రి అన్ని గ్రామాల్లోనూ దండోరా వేయించారు. చెరువు తెగిపోతే ఏఏ ప్రాంతాలకు నష్టం వాటిల్లుతుందని గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. యర్రదొడ్డిపల్లె నుంచి 40 నెంబరు హైవేను కలిపే ప్రధానమైన మఠంపల్లె రోడ్డును ప్రొక్లైనర్లను ఉపయోగించి మూసివేశారు. చెరువు నీరు వచ్చే అవకాశమున్న అన్ని రహదారులను మూసి పోలీసుల పహారా ఏర్పాటు చేశారు. మహల్ సామాజిక ఆరోగ్య కేంద్ర పరిసరాలన్నీ ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉండడంతో అక్కడి ప్రజ లందరినీ అప్రమత్తం చేశారు. మరో వైపు జలవనరుల శాఖ ఇంజనీర్లు చెరువు వద్దకు చేరుకుని కట్టపైన నీటి వత్తిడిని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ప్రజల్ని అప్రమత్తం చేయడంలో పోలీసులు సఫలీకృతులయ్యారు.


బయ్యపురెడ్డి చెరువు కట్ట మీద కొట్టుకుపోయిన మట్టి

ఆచూకీ లేని తహసీల్దారు

బయ్యపురెడ్డి చెరువు ప్రమాదంలో పడిందన్న సమాచారంతో గుండ్లూరు, అడ్డవారిపల్లె, మహల్ పంచాయతీల్లోని అన్ని కుగ్రామాల ప్రజలు శనివారం రాత్రి భయాందోళనల్లో గడిపారు. అన్నింటా ముందుండాల్సిన రెవెన్యూ యంత్రాంగం పత్తాలేకుండా పోయింది. ఒక వైపు పోలీసులు, మరో వైపు జలవనరుల శాఖ ఇంజనీర్లు తమ వంతు ప్రయత్నాలు చేస్తుండగా తహసీల్దారు హరికుమార్ ఉదయం నుంచీ లేకుండా పోయారని పలువురు ఆరోపిస్తున్నారు. వారానికి రెండుసార్లు మాత్రమే హాజరయ్యే తహసీల్దారు కనీసం విపత్తు సమయంలో నైనా లేకపోవడం తో రెవెన్యూ సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ తహసీల్దారు సయ్యద్, వీఆర్వో ఆదిలక్ష్మి సాయంకాలం వరకూ చెరవు దగ్గరే వుండే ఇంజనీర్లను, పోలీసులను సమన్వయం చేశారు. తహసీల్దారుతో మాట్లాడటానికి ఆంధ్రజ్యోతి ఎంత ప్రయత్నించినా స్పందన రావడం లేదు.

లక్ష్మీ నృసింహుడికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో నరసింహస్వామి

గుర్రంకొండ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయాన్నే ఆలయంలో అర్చన, పంచామృతాభిషేకం, విశేష పూజలను చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలను చేశారు. స్వామి వారికి అభిషేకాలను చేయించడానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

2 TON షెల్లర్ రైస్‌మిల్ బాడుగకు ఇవ్వబడును

మంచి రన్నింగ్ కండీషన్ వున్న 2 TON SURI రైస్‌మిల్, గోడౌన్, పార్కింగ్ సౌకర్యము గుర్రంకొండ గ్రామము, అన్నమయ్య జిల్లాలో కలదు. ఇది బాడుగకు ఇవ్వబడును. ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలెను.

Cell: 9440089871, 8106850525

యుద్ధప్రాదిపతికన మరమ్మతు చేయించండి

మదనపల్లె టౌన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మదనపల్లె-బెంగళూరు రోడ్డులో ఏర్పడిన గోతులను యుద్ధప్రాదిపతికన మరమ్మతు చేయించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాష ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. శనివారం బెంగళూరు రోడ్డులోని చిప్పిలి నుంచి వేంపల్లె క్రాస్ వరకు వున్న రోడ్డుపై గోతులను పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు రోజుల్లో వర్షాలు వున్నాయని, వర్షాలు నిలిచి పోయిన వెంటనే బెంగళూరు రోడ్డులోని 12 కిలోమీటర్ల దూరం మరమ్మతు పనులు చేయించాలని ఆదేశించారు. అనంతరం కోళ్లబైలు పంచాయతీలో మంజూరైన సీసీ రోడ్లకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు రాటకొండ శ్రీనివాసులు, ఎస్‌ఆర్ షంషీర్, నాదెళ్ల శివన్న, చిన్నమహేష్, రెడ్డిరాయల్, ఆర్‌అండ్‌బీ ఈఈ అరవింద, పీఆర్ ఏఈ రమణ, పంచాయతీ కార్యదర్శి మంజుల తదితరులు పాల్గొన్నారు.

చెరువులు, కుంటల వద్ద సూచిక బోర్డులు

నిమ్మనపల్లి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలో వున్న చెరువులు, కుంటల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఎస్‌ఐ తిప్పేస్వామి తెలిపారు. శనివారం సిబ్బందితో కలిసి పది పంచాయతీల్లో వున్న దాదాపు 125 చెరువుల పరిస్థితిని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ నిమనపల్లిలోని అహోబిల నాయుని చెరువు పూర్తిగా నిండి మొరవ పోతోందని, తవళం పంచాయతీలోని కొండవంకచెరువుకు కూడా జలకళ సంతరించుకోగా, కోమిటివానిచెరువులో మాత్రం నీరు తక్కువగా వున్నట్లు తెలిపారు. పూర్తిగా నిండిన చెరువుల్లో వీరయ్య చెరువు, బాలిరెడ్డి చెరువు, తొట్లిచెరువు, ఎర్రచెరువు, జాండ్రబయిలు చెరువు, బండ్లపై చెరువు, సీతాపతి చెరువు, వీరనాయుని చెరువు, బోడికొండరాయుని చెరువులు వున్నాయన్నారు. మిగిలిన చెరువుల్లో సగానికిపైగా నీరు చేరిందని వీటి అన్నింటి వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు, చిన్నపిల్లలు చెరువుల వద్దకు వెళ్లరాదని తెలిపారు. బాహుదా ప్రాజక్టు రెండు అడుగులు వస్తే నిండే అవకాశం వుందని ప్రజలు అప్రమత్తంగా వుండాలని హెచ్చరించారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

రామసముద్రం, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): నేటి ఆధునిక సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని తహసీల్దార్ మహ్మద్అజారుద్దీన్ తెలియజేశారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని ఏపీ మోడల్, కస్తూర్బా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏటా అంతర్జాతీయ బాలికల దినోత్సవం అక్టోబరు 11న నిర్వహిస్తారన్నారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులకు సమాజంలో బాలికల ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన, లింగ వివక్షత అంశంపై వకృత్వపు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏపీ మోడల్ ప్రిన్సిపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, పాఠశాల ప్రిన్సిపాల్, మహిళా పోలీస్ ఉపాధ్యాయులు హాజరయ్యారు.

పంచముఖ అంజన్నకు....



కలకడ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): బాటవారిపల్లెలో కొలువైన పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని పూలు, తమలపాకుల హారాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజారి రామయ్య అభిషేకం, పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సమీప గ్రామాల ప్రజలు హనుమన్న పూజల్లో పాల్గొని భజనలు చేశారు. నిర్వహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

యంత్రాలతో ఉపాధి పనులు!



మదనపల్లె టౌన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): వలసలు నివారించడానికి కేంద్రం ఉపాధి పథకం ప్రవేశపెడితే. గ్రామాల్లో ఉపాధి కూలీల బదులు యంత్రాలతో పనులు చేయిస్తున్నారు. మదనపల్లె మండలం సీటీఎం పంచాయతీ రేగడగొల్లపల్లె వద్ద రూ.2 లక్షల అంచనాతో ఫిష్ పాండ్ మంజూరైంది. ఈ పనులను ఉపాధి కూలీలతో చేయించాల్సి ఉంది. కానీ, కొందరు నేతలు ఆ పనులను ఎక్స్‌వేటర్‌తో చేస్తున్నారు. దీనిపై ఉపాధి అధికారులు చర్యలు తీసుకోవాలని కూలీలు, గ్రామస్థులు కోరుతున్నారు. మదనపల్లె ఏపీఓ చెన్నకేశవులు మాట్లాడుతూ ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని వెంటనే వెళ్లి ఫిష్‌పాండ్ నిర్మాణాన్ని పరిశీలించి, బిల్లులను ఆపేస్తామన్నారు.

కలికిరి ఎంఈఓగా సురేశ్



కలికిరి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల విద్యా శాఖ అధికారి-1గా ఆర్.సురేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పుత్తూరు ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సురేష్‌ను కలికిరి ఎంఈఓ-1 పోస్టుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. కొత్తగా చేరిన ఎంఈఓకు ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది అభినందనలు తెలిపారు. సీఆర్ఎంటీ సభ్యులు సురేష్, భాస్కర, ఆది, హరి, రియాజ్, జగదీష్, ఎంఐఎస్ అరుణ పాల్గొన్నారు.



రాయల్ కాపునాడు జిల్లా అధ్యక్షుడిగా సనత్‌కుమార్



ములకలచెరువు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): రాయల్ కాపునాడు జిల్లా అధ్యక్షుడిగా ములకలచెరువు అక్స్‌ఫర్డ్ స్కూల్ కరెస్పాండెంట్ యరమనాయుని సనత్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గంగుల వీరాంజనేయులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యా, ఉద్యోగ, వ్యాపార, క్రీడా సాంస్కృతిక రంగాల్లోని కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తూ జిల్లా పరిధిలోని రాజంపేట పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు మహిళా, యువ కాపునాడు, మీడియా కో ఆర్డినేటర్లను నియమించాలని సూచించారు. శనివారం ములకలచెరువులో జరిగిన విలేకరుల సమావేశంలో సనత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

పట్టాలు మంజూరు చేయాలని వినతి

ములకలచెరువు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని నిరుపేదలకు ఇంటి పట్టాలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అంజనప్ప డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ములకలచెరువు సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేసిన ఆయన మాట్లాడుతూ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునేవారు కరవయ్యారన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని అర్హులందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు నేతలు, మహిళలు పాల్గొన్నారు.



మదనపల్లె హౌస్‌బిల్డింగ్ సొసైటీ ఎన్నిక ఏకగ్రీవం


ఎన్నికైన వారికి డిక్లరేషన్ అందజేస్తున్న ఎన్నికల అధికారి రాజశేఖర్‌రెడ్డి

మదనపల్లె, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె హౌస్‌బిల్డింగ్ సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి రాజశేఖర్‌రెడ్డి, అఫీషియల్ పీఐసీ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక సొసైటీకాలనీలోని సహకారశాఖ కార్యాలయంలో శనివారం వీరి ఎన్నిక జరిగింది. అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎస్. రెడ్డి షంషీర్, ఉపాధ్యక్షుడిగా రెడ్డెప్ప, కార్యదర్శిగా బి. మహేష్ కుమార్ ఎన్నికయ్యారు. శుక్రవారం నామినేషన్ దాఖలు చేసిన ఎనిమిది మందిలో ఒకరు విత్ డ్రా చేసుకోవడంతో కమిటీ ఏకగ్రీవానికి అవకాశం ఏర్పడింది. ఏడుగురిలో అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా, కార్యదర్శిగా ఎన్నుకోగా, మిగిలిన నలుగురు సభ్యులుగా కొనసాగుతున్నారు. కొత్తగా ఏర్పడిన కమిటీకి ప్రజాప్రతినిధులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు అభినందించారు. కార్యక్రమంలో సహకారశాఖ రిజిస్టార్ బి.దుర్గమ్మ, రెడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు.

తూకాల్లో తేడా వస్తే చర్యలు తప్పవు

- జిల్లా తూనికలు, కొలతలు శాఖ అధికారి దివ్య


వేయింగ్ మిషన్లను పరిశీలిస్తున్న తూనికలు కొలతల అధికారి దివ్య

పెద్దతిప్పసముద్రం అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): తూకాల్లో తేడా లొస్తే చర్యలు తీసుకుంటామని అన్నమయ్య జిల్లా తూనికలు, కొలతలు శాఖ అధికారి దివ్య రేషన్ షాపు డీలర్లు, వ్యాపారులను హెచ్చరించారు. శనివారం ఆమె సీఎస్‌డీటీ సుబ్బయ్యతో కలిసి మండలంలోని వివిధ గ్రామాల రేషన్ షాపుల్లోని వేయింగ్ మెషిన్లను తహసీల్దార్ కార్యాలయం వద్దకు తెప్పించి, తనిఖీ చేసి సీల్ వేశారు. తూకాల్లో తేడాలు రాకుండా చూసుకోవాలని డీలర్లకు సూచించారు.

పాలిటెక్నిక్ కళాశాలకు ఎన్‌బీఏ గుర్తింపు

మదనపల్లె, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మదనపల్లె జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలకు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్(ఏబీఏ) గుర్తింపు వచ్చినట్లు ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఇప్పటికే సివిల్, ఎలక్ట్రానిక్స్ విభాగాలకు ఆ గుర్తింపు లభించగా, తాజాగా మెకానికల్ విభాగానికి ఏబీఏ గుర్తింపు వచ్చిందన్నారు. కళాశాలకు ఈ గుర్తింపు మూడేళ్లు ఉంటుందన్నారు. ఎడ్యుకేషన్ విభాగాల్లో ప్రభుత్వ నిబంధనలు ఏ మేరకు అమలవుతున్నాయో, కేంద్ర కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని, అన్ని అంశాలపై వారు సంతృప్తి చెందితే ఎన్‌బీఏ గుర్తింపు ఉంటుందని ప్రిన్సిపాల్ వివరించారు. దీనిపై అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



వడ్డెరులకు అండగా కూటమి ప్రభుత్వం


మాట్లాడుతున్న వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు

ములకలచెరువు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): వడ్డెరులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్‌రావు అన్నారు. గూడుపల్లెలో శనివారం పర్యటించి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వీఆర్‌ఏ జనార్థన్ కుటుంబాన్ని పరామర్శించిన ఆయన మాట్లాడుతూ టీడీపీతోనే వడ్డెరుల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. వీఆర్‌ఏ కుటుంబాన్ని ఆదుకునేలా చొరవ తీసుకుంటామన్నారు. డైరెక్టర్ శ్రీనివాసులు, బి.కొత్తకోట సింగిల్‌విండో అధ్యక్షుడు డేరంగుల నారాయణ, నేతలు శంకర, చంద్ర, ప్రతాప్, నాగరాజు, శివన్న, శ్రీనివాసులు, పాస్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు చెంబకూరు విద్యార్థులు


హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన అభ్యర్థులు

రామసముద్రం, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): హ్యాండ్‌బాల్ జట్ల ఎంపికలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంబకూరు విద్యార్థులు అద్భుతమైన ఆటతీరు కనబరిచి అండర్-17 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రమేష్ బాబు తెలిపారు. మదనపల్లి బీటీ కళాశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా హ్యాండ్‌బాల్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. అండర్-17 బాలికల విభాగంలో జి.గుణశ్రీ, అండర్-14 బాలుర విభాగంలో కె.లోచన్‌సాయి, బాలికల విభాగంలో కె.జాహ్నవి, ఎన్.మహిత, పి.రాధ ఎంపికైనట్లు గేమ్స్ కార్యదర్శి నాగరాజు తెలియజేశారు. వీరు ఈనెల 30తేదీ నుంచి గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా మహిళా కార్యదర్శి ఝాన్సి తెలియజేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల, పీడీ దిలీప్‌కుమార్, ఎం.మంజుల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.